# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శనివారము, ఫిబ్రవరి 22, 2003

11వ శా. స. X స. వాల్యూం -- I సంబరు -- 5

శక సంవత్సరము - 1924, ఫాల్గుణం - 3

## SATURIDAY, THE 22nd FEBRUARY, 2003

**11 L.A. X S. VOL-- I No. - 5**

3 - PHALGUN , 1924 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా. కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

----

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( పదవ సమావేశము )

**శనివారము, ఫిబ్రవరి 22, 2003**

**సభ ఉ. గం. 8.30 ని.లకు సమావేశమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

----------

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. జీరో అవర్
5. 2003–2004వ సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) సమర్పణ

--------

## సభా కార్యక్రమము

MADAM SPEAKER: The adjournment motion given notice of by Sri Nomula Narasimhaiah and others regarding various problems of scheduled tribes in the State inspite of assurances given by the Government to solve their problems has been disallowed.

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్)ః అనేక సార్లు చెబుతున్నాను. గిరిజనులకు సంబంధించినది. డ్రౌట్ ఉంది. మద్దతు ధర ఇవ్వడంలో విఫలం అవుతున్నారు. కనీసం ప్రకటన ఇవ్వమనండి. సీరియెస్ సమస్య. ఇంతకు ముందు కూడా చర్చించాము.

మేడమ్‌స్పీకర్ః డిమాండ్స్ ఉన్నాయి. అప్పుడు చెప్పండి. I will allow you to speak.

శ్రీ నోముల నర్సింహయ్యః మేడమ్, చాలా సీరియస్ ఇష్యూ.

MADAM SPEAKER: I will give you opportunity to speak during the debate on Demands.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
## విజయనగరం జిల్లా, ఎస్. కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బోధనా సిబ్బంది కొరత

ప్రశ్న నెం.41( 5903-బి)

శ్రీమతి ఎస్. హైమవతీ దేవి(శృంగవరపు కోట) – గౌరవనీయులైన ఉన్నత విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) రెండు సంవత్సరాల క్రితం, విజయనగరం జిల్లా ఎస్. కోట నియోజక వర్గంలోని ప్రధాన కార్య స్థానాలలో వున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైన్స్ గ్రూపులను బోధించిన విషయం వాస్తవమేనా?
ఆ) అయితే 2001-2002 సంవత్సరంలో సదరు గ్రూపులను బోధించడం జరిగిందా?
ఇ) సదరు కళాశాలో బోధనా సిబ్బంది కొరతగా ఉన్న విషయం కూడా వాస్తవమేనా?

**ఉన్నత విద్యా శాఖ మంత్రి (శ్రీ ఎస్.ఎండి. ఫరూక్)ః**

అ) అవునండీ
ఆ) అవునండీ
ఇ) అవునండీ రీడిప్లాయిమెంట్ ద్వారా శృంగవరపు కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలో కొత్తగా ప్రారంభమయిన సైన్స్ గ్రూపుల కోసం 10 బోధనా పదవులను భర్తీ చెయ్యడానికి చర్య తీసుకోవడం జరుగుతున్నది.

శ్రీమతి హైమవతీ దేవి, శోభా ః శృంగవరపు కోటలో, పాడేరులో రెండు డిగ్రీ కాలేజీలున్నాయి. ఇంకెక్కడ కూడా విజయనగరం జిల్లాలో డిగ్రీ కాలేజీలు లేవు. మైదాన ప్రాంతాలలో వీటిలోనే చాలా మంది గిరిజన విద్యార్థులు ఉన్నారు. 18 సంవత్సరాల క్రితం కాలేజీ ఉంది. గత అసెంబ్లీలో ప్రశ్న వేసి, చర్చించిన తరువాత ముఖ్యమంత్రిగారు ఎస్. కోటకు వచ్చినప్పుడు వారి హామీ ప్రకారం గిరిజన నియోజక వర్గం అనే ఉద్దేశంతో కార్పస్ ఫండ్ కూడా లేకుండానే సైన్స్ గ్రూప్స్ శాంక్షన్ చేశారు. అందుకు వారికి మా ధన్యవాదాలు. 2001-02లో సైన్స్ గ్రూప్స్ శాంక్షన్ అయినా ఈ రోజు వరకూ లెక్చరర్స్‌ను పోస్టులు శాంక్షన్ చెయ్యడం లేదు. ఫస్ట్ ఇయర్‌లో మూడు గ్రూప్స్ ఇచ్చారు. దానికి అక్కడ గల లెక్చరర్సే పని చేశారు. సెకెండ్ ఇయర్‌కు ఎవరినీ జాయిన్ చేసుకోలేదు. బోధనా సిబ్బంది లేక విద్యార్థులు చాలా అవస్థ పడుతున్నారు. మొత్తం 10 పోస్టులని మంత్రిగారు చెప్పారు. వాటిని ఎప్పటి లోగా ఫిలప్ చేస్తారు? ఎకామ్‌డేషన్ సమస్య కూడా చాలా ఉంది.

శ్రీ ఎస్.ఎండి. ఫరూక్ః 5.5.02 విద్యా సంవత్సరంలో సైన్స్‌కు పర్మిషన్ ఇచ్చాము. కానీ డెయిలీ వేజెస్ మీద లెక్చరర్స్ రాక ఇబ్బంది కలిగింది. ఇప్పుడు ఇవ్వడం జరిగింది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం అడుగుతున్నారు. పరిశీలిస్తాను.

శ్రీ కె. గణపతి రావు(ఉనుకూరు)ః  విద్యను హైటెక్ లెవెల్‌లో ఎంకరేజ్ చేస్తున్న ప్రభుత్వానికి ధన్యవాదాలు. సెకెండరీ ఎడ్యుకేషన్, అప్పర్ ప్రైమరీ, హైస్కూల్స్‌లో సైన్స్ గ్రూప్స్ లేకుండా ప్రారంభించారు. కాలేజీలకు సంబంధించి కూడా కొన్ని మండలాలలో జూనియర్ కాలేజీలు లేవు. డిగ్రీ కాలేజీలు లేవు. ప్రతి మండలంలోను జూనియర్ కాలేజీ, నియోజక వర్గానికి డిగ్రీ కాలేజీ మంజూరు చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఎండి. ఫరూక్ః పరిశీలిస్తాము.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి (చేవెళ్ల)ః మేడమ్, రంగారెడ్డి జిల్లా సిటీకి దగ్గరలో ఉంది. హైటెక్ సిటీ అంటున్నారు. ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ అంటున్నారు. ఎంతో పేరు వచ్చింది. అయినా ఇప్పటికీ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ మా వద్ద ఒక్కటి కూడా లేదు. ఆ ఆలోచన ఉందా?  ఉంటే ఎప్పటికి చేస్తారు?

శ్రీ కొండబాల కోటేశ్వర రావు(మధిర)ః నా నియోజక వర్గం మధిరలో డిగ్రీ కాలేజీ ఉంది. ఆర్ట్స్ సబ్జెక్ట్స్ మాత్రమే ఉన్నాయి. సైన్స్‌కు చాలా కాలంగా రిప్రజెంట్ చేస్తున్నాము. వేలాది మంది విద్యార్థులున్నారు. ఖమ్మం రావలిసి  వస్తోంది. మధిరలో సైన్స్ సెక్షన్ ప్రారంభించాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః  నక్రెకల్ నియోజక వర్గంలో డిగ్రీ కాలేజీ ప్రైవేటు యాజమాన్యంలో ఉంది. గవర్నమెంట్ కాలేజీ లేదు. ఎయిడెడ్ కాలేజీగా చెయ్యడానికి అవకాశం ఉందా?  ఎస్.సి, ఎస్.టి పిల్లలు చదువుకు దూరం అవుతున్నారు. చేస్తారా, లేదా? గవర్నమెంట్ కాలేజీ లేదు కనుక ఈ రకంగా కాంపెన్‌సేట్ చేస్తారా?

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్ (ఇందుర్తి)ః నా నియోజక వర్గంలో డిగ్రీ కాలేజీ లేదు. హుస్నాబాద్‌లో కావాలని 10, 15 సంవత్సరాలుగా అడుగుతున్నాము. రెవెన్యూ డివిజన్‌కు ఇంజనీరింగ్ కాలేజీ వస్తోంది. డిగ్రీ కాలేజీని ఇస్తే బాగుంటుంది.

శ్రీ కె. అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం)ః రాష్ట్రంలో చాలా డిగ్రీ కాలేజీలు కేవలం ఆర్ట్స్ సబ్జెక్ట్‌తో నడుస్తున్నాయి. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇచ్చాము. భవనాలు ఉన్నాయి. స్టాఫ్ ఉంది. అదనంగా డబ్బు ఖర్చు చేసే అవసరం లేదు. వృత్తి విద్యా కోర్సులకు ప్రాధాన్యత ఇస్తున్నాము కనుక టైంబౌండ్ పెట్టుకుని రాష్ట్రంలో అన్ని కాలేజీలలో సైన్స్ సబ్జెక్ట్స్ కూడా పెడితే బాగుంటుంది. శ్రీకాకుళంలో నర్సన్నపేటలో డిగ్రీ కాలేజీ ఉంది. 20 సంవత్సరాలుగా ఆర్ట్స్ సబ్జెక్ట్స్ మాత్రమే ఉన్నాయి. విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు. సైన్స్ కోర్సులు పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ(పెదకూరపాడు)ః  లిబరల్‌గా ప్రైవేటు కాలేజీలు ఇస్తున్నారు. గవర్నమెంట్ జూనియర్, డిగ్రీ కాలేజీలు ఇవ్వని పరిస్థితి ఉంది. కనుక పాత కాలేజీలు ఎక్కడయినా ఉంటే షిఫ్ట్ చేసుకోడానికి అవకాశం ఉందా? ఉంటే అందుకు గైడ్‌లైన్స్ ఏమిటి?

శ్రీ సుద్దాల దేవయ్య(నేరెళ్ల)ః  మా నియోజక వర్గలో  హుస్నాబాద్   మండల కేంద్రంలో జూనియర్ కాలేజీ కావాలని అడిగారు. తప్పనిసరిగా జూనియర్ కాలేజీ ఏర్పాటు చేస్తారా?

శ్రీ ఎం. ధర్మారావు(హనుమకొండ)ః రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ కాలేజీలలో "సోషల్ సైన్స్ కనుమరుగవుతోంది. మన దేశంలోకానీ రాష్ట్రంలోకానీ సైన్స్, కంప్యూటర్స్‌కు ప్రాధాన్యత పెరుగుతోంది. ఇది ప్రమాదకరం. సోషల్ సైన్స్‌ను కూడా తప్పకుండా కొనసాగించే విధంగా చూడాలని కోరుతున్నాను.

ఉ. 8.40

శ్రీ ఎస్. రాజలింగం (చేర్యాల)ః అధ్యక్షా, విద్య వ్యాపారంగా మారిన ప్రస్తుత సమాజంలో చెర్యాల మారుమూల కరవుకాటకాలతో ఉండే ప్రాంతం . అక్కడ 40 హైస్కూల్స్ ఉన్నాయి, 2 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 4 ప్రైవేట్ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. అయితే ఎటూ 40, 50 కిలోమీటర్ల పరిధిలో డిగ్రీ కళాశాల లేదు. గౌరవ ముఖ్యమంత్రిగారికి నేను రెండు సంవత్సరాల క్రితం విన్నవించుకోవడం జరిగింది. ఫీజిబిలిటీ రిపోర్ట్ అడిగారు. అన్ని విధాలుగా ఫీజిబిలిటీ ఉందని రిపోర్ట్ పంపించారు. అది చేసేది ఉందా లేదా?

శ్రీమతి ఎ. శారదాంబ (కల్యాణదుర్గ్)ః అధ్యక్షా, మా కల్యాణదుర్గ్ నియోజకవర్గంలో బాలికలు అధికంగా చదువు కొంటున్నారు. అయితే కాలేజీలో సీట్లు దొరకనందువల్ల అనేక మంది అమ్మాయిలు మధ్యలోనే చదువు ఆపివేసి కూలీ పని చేసుకొని బ్రతుకుతున్నారు. అందువల్ల అమ్మాయిలకు కూడా కల్యాణదుర్గ్‌లో జూనియర్ కళాశాలను ఏర్పాటుచేసినట్లయితే వారు చదువుకొనేందుకు అవకాశం ఉంటుంది. మొన్ననే కలక్టరుగారు వచ్చినప్పుడు ఫస్ట్ క్లాస్‌లో పాసైన అమ్మాయి కూలీ పనికి పోతుంటే కాలేజీలో చేర్పించారు. అనేక మంది బాలికలకు కాలేజీలో సీట్లు దొరకకుంటే చదువు మానివేసి కూలీ పని చేసుకొంటున్నారు. కాబట్టి కల్యాణదుర్గ్‌లో బాలికల జూనియర్ కళాశాలను ఏర్పాటుచేయాలని సభాముఖంగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎస్. ఎండి. ఫరూఖ్ ః అధ్యక్షా, చాలా మంది గౌరవ సభ్యులు మాట్లాడారు. చాలా మంది వొకేషనల్ కోర్స్ కావాలన్నారు, రీస్ట్రక్చర్డ్ కోర్స్ కావాలన్నారు. గత సంవత్సరం ముఖ్యమంత్రిగారు ఏ మండలాలలో అయితే జూనియర్ కాలేజీలు లేవో అలాంటి దాదాపు 123 మండలాల హెడ్‌క్వార్టర్స్‌లో జూనియర్ కాలేజీలు ఇవ్వడం జరిగింది. మిగతా మండలాలలో కూడా ఇవ్వడానికి ఆలోచన చేస్తున్నాం . డిగ్రీ కాలేజీలు కావాలనీ, రీస్ట్రక్చర్డ్ కోర్సులు, వొకేషనల్ కోర్సులు కావాలని చాలా మంది గౌరవ సభ్యులు అడిగారు. ఇది ఫైనాన్సియల్ మేటర్ కాబట్టి మండలాలలో ఎక్కడెక్కడ అవసరం ఉందో చూసుకొని తప్పకుండా ప్రభుత్వం డిగ్రీ కాలేజీలను ఇస్తుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## ప్రైవేటు వ్యక్తులచే వర్కింగ్ ఉమెన్ హాస్టళ్ల ఏర్పాటు

ప్రశ్న నెం . 42 (6035)

శ్రీమతి వి. సునీత లక్ష్మారెడ్డి(నర్సపూర్), శ్రీమతి పి. సబిత ఇంద్రారెడ్డి, డా. జి. కుతూహలమ్మ(వేపంజేరి) – గౌరవనీయ ులైన మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) రాష్ట్రంలో ప్రయివేటు వ్యక్తులు నిరాఘాటంగా వర్కింగు ఉమెన్ హాస్టళ్లను ఏర్పాటుచేస్తున్న విషయం ప్ర భుత్వ దృష్టికి వచ్చిందా?

ఆ) ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వం పనిర్వహిస్తున్న పవర్కింగ్ ఉమెన్ హస్టళ్లు ఎన్ని,ప్రయివేటు వ్యక్తులు నిర్వహిస్తున్న వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లు ఎన్ని?

ఇ) ప్రయివేటు వ్యక్తులు వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లను నిర్వహించడానికి ప్రభుత్వం వద్ద రిజిస్టరు చేయాల్సిన అవసరం ఉందా?

ఈ) ప్రయివేటు వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లలోని మహిళలకు భద్రత లేదనే విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

**మహిళా, శిశు సంక్షేమ శాఖా మంత్రి (శ్రీమతి ఎస్. సరస్వతి ) :**

అ) లేదండీ. అయినప్పటికీ కొన్ని సంఘటనలు ప్రభుత్వ దృష్టికి వచ్చాయి..

ఆ) మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మరియు ఆంధ్రప్రదేశ్ మహిళా ఆర్థిక సంస్థ 21 వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్లను నిర్వహిస్తున్నాయి రాష్ట్రంలో ప్రయివేటు వ్యకులు 72 వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లను నిర్వహిస్తున్నట్లు తెలియవచ్చింది

ఇ) అవునండీ

ఈ) అట్టి సంఘటనలేవీ ప్రభుత్వ దృష్టికి రాలేదు.

శ్రీమతి వి. సునీత లక్ష్మారెడ్డి : అధ్యక్షా, మారుతున్న సొసైటీలో మగవారితో సమానంగా అన్ని రంగాలలో పోటుపడుతూ వారి కాళ్లపై వారు నిలబడాలనే ఉద్దేశంతో చాలా మంది మహిళలు ఇతర ప్రాంతాలకు వెళ్లి అక్కడ సెటిల్ అవుతున్నారు. అలాంటి వారికి కూడా ప్రభుత్వం వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లను ఏర్పాటుచేయకపోవడం చాలా బాధాకరమైన విషయం . పసి పిల్లలను అమ్ముకొనే ఈ రాష్ట్రంలో ఎన్ని ఘోరాలైనా జరిగే అవకాశం ఉంది. కాబట్టి వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లను ఏర్పాటుచేసినట్లయితే బాగుంటుందని అడుగుతున్నాను. మంత్రిగారు 21 గవర్నమెంట్ వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లు పని చేస్తున్నాయని మంత్రిగారి సమాధానంలో చెప్పారు. దీనినిబట్టి చూస్తే ప్రతి జిల్లాకు ఒకటి కూడా లేదు. పొటన్షియాలిటీ ఉన్న విశాఖపట్టణం, హైదరాబాదు, రంగారెడ్డి ఒజిల్లాలలో ఎక్కువ వర్కింగ్ ఉమెన్ హాస్టల్స్ ఉంటేనే మహిళలకు సరైన అవకాశం కల్పించినవారం అవుతాము. అదేవిధంగా ఉన్న వర్కింగ్ ఉమెన్ హాస్టల్స్‌లో కూడా సరైన ఫెసిలిటీస్ లేకపోవడం వల్ల చాలామంది ఇబ్బందులకు గురౌతున్నారు. మేము ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీలో సభ్యులుగా ఉండి పద్మావతి వర్కింగ్ ఉమెన్ హాస్టల్‌కు వెడితే ఆక్కడివారు డోర్స్ సరిగా లేవు, బాత్‌రూమ్ ఫెసిలిటీస్ సరిగా లేవు, ఫుడ్ సరిగా లేదని చెప్పడం జరిగింది. ఒక్క హాస్టల్‌లోనే ఈవిధమైన పరిస్థితి వుంటే మిగిలిన హాస్టల్స్‌లో ఏ విధమైన పరిస్థితి వుందో అర్థం చేసుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అదేవిధంగా ప్రైవేటు వారు వర్కింగ్ ఉమెన్ హాస్టల్స్ నిర్వహిస్తున్నట్టు తెలియవచ్చిందని మంత్రిగారి సమాధానంలో పేర్కొన్నారు. అంటే అసలు ఎన్ని హాస్టల్స్‌ న నడుస్తున్నాయో ప్రభుత్వానికి కూడా సరిగా దృష్టిలో లేనట్టు ఈ సమాధానంవల్ల తెలుస్తున్నది. ప్రైవేటు హాస్టల్స్‌లో మహిళలకు కనీసం ప్రొటక్షన్ లేకుండా పోతున్నది, సెక్యూరిటీ లేకుండా పోతున్నది. అనేక ప్రైవేట్ హాస్టళ్లు బార్ల ప్రక్కన, సినిమా థియేటర్ల ప్రక్కన వుండడం వల్ల మహిళల రాకపోకలకు ఇబ్బంది కలుగుతున్నది. ప్రైవేట్ హాస్టళ్లలో విజిటర్స్ రూమ్స్ కూడా లేకపోవడంవల్ల వారి కుటుంబ సభ్యులు వచ్చినప్పటికీ బయటే రోడ్ల మీద నిలబడి మాట్లాడవలసిన దుస్థితి కలుగుతున్నది. దీనివల్ల మహిళలపై దురభిప్రాయం కలిగే అవకాశం ఉంది. కాబట్టి ఇలాంటి హాస్టల్స్ వద్ద ప్రభుత్వం ఏమైనా ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసిందా అని అడుగుతున్నాను. కొని ప్రైవేట్ హాస్టళ్లలో కొన్ని సంఘటనలు జరిగిన సందర్భాలు కూడా ఉన్నాయి. అలాంటి హాస్టళ్లపై ప్రభుత్వం ఏమైనా చర్య తీసుకొందా అని కూడా అడుగుతున్నాను. ఇక ప్రైవేట్ హాస్టళ్లను బాగా నిర్వహించేవారు కూడా ఉన్నారు. అలాంటి వారికి ప్రభుత్వం ఏమైనా ఎయిడ్ ఇస్తోందా? అదేవిధంగా గవర్నమెంట్ హాస్టల్స్‌లో అన్ని ఫెసిలిటీస్ కల్పించి వారికి సరిగా బడ్జెట్‌ను రిలీజ్ చేయవలసిందిగా కూడా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. బార్స్, సినిమాథియేటర్ల వద్ద వున్న హాస్టల్స్‌ను షిఫ్ట్ చేయాలి. మహిళలకు ఇల్‌ట్రీట్‌మెంట్ లేకుండా అన్ని ఫెసిలిటీస్ ఇవ్వాలి. ముఖ్యమంత్రిగారు ప్రతి మండలానికి ఒక హాస్టల్‌ను ఇవ్వడం జరిగింది......

మేడమ్ స్పీకర్ : స్పీచ్ ఇస్తే ఎట్లా? డిమాండ్‌పై మాట్లాడేప్పుడు చెప్పండి....

శ్రీమతి ఎస్. సరస్వతి ః అధ్యక్షా, గౌరవ సభ్యురాలు సునీత లక్ష్మారెడ్డిగారు జిల్లా కేంద్రాలలోనూ, ఇతర ప్రాంతాలలోనూ వర్కింగ్ ఉమెన్ హాస్టల్స్ ఏర్పాటుచేస్తారా అని అడిగారు. అన్ని జిల్లా కేంద్రాలలోనూ వర్కింగ్ ఉమెన్ హాస్టల్స్ ఉన్నాయి, కొన్ని జిల్లాలలో మాత్రం లేవు. అవసరాన్ని బట్టి రెవెన్యూ డివిజన్ స్థాయిలో హాస్టల్స్‌ను ఏర్పాటుచేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశం . ఇక హైదరాబాదు, రంగారెడ్డి మొదలైన జిల్లాలలో ఎక్కువగా వర్కింగ్ ఉమెన్ హాస్టల్స్ ఏర్పాటుచేస్తే బాగుంటుంది, ఎందుకంటే అక్కడ చాలా మంది మహిళా ఉద్యోగులు ఉన్నారని వారు అన్నారు. హైదరాబాదులో ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న వర్కింగ్ ఉమెన్ హాస్టల్స్ 3 ఉన్నాయి, వాటి సంఖ్యను పెంచుతున్నాం . అందుకోసం ప్రభుత్వం ప్రతిపాదనలను తయారుచేయడం జరిగింది. కుషాయిగుడా, జుబ్లీహిల్స్, హిమాయత్‌నగర్‌లో మూడు హాస్టల్స్ ఉన్నాయి. ఇక ప్రైవేట్ వర్కింగ్ ఉమెన్ హాస్టల్స్‌పై ఎలాంటి నిఘా ఉందని వారు అడిగారు. ప్రభుత్వంయొక్క అనుమతి తీసుకొనే ప్రైవేట్ హాస్టల్స్‌ను నిర్వహించాలి. అక్కడ ఉన్న జిల్లా ఆఫీసర్ కూడా ఇన్‌స్పెక్ట్ చేయడం జరుగుతోంది. ఏవైనా సంఘటనలు ప్రభుత్వ దృష్టికి వచ్చినప్పుడు తప్పకుండా చర్యలు తీసుకొంటామని తెలియజేస్తున్నాను. ఇక ప్రైవేట్ హాస్టల్స్‌కు ప్రభుత్వం ఏమైనా ఎయిడ్ ఇస్తోందా అని అడిగారు. ప్రైవేట్ హాస్టల్స్‌ను నిర్వహించేవారు 10 పర్సెంట్ కాంట్రిబ్యూట్ చేస్తే మిగతా 90 పర్సెంట్ గ్రాంట్–ఇన్–ఎయిడ్ ఇవ్వడం జరుగుతోందని తెలియజేస్తున్నాను.

డా. జి. కుతూహలమ్మ ః అధ్యక్షా, మంత్రిగారు జవాబు చెపుతూ ప్రభుత్వ అధీనంలో 21 హాస్టల్స్ ఉన్నాయని చెప్పారు. ఈ 21 హాస్టల్స్‌లో ఎన్నింటికి స్వంత భవనాలు ఉన్నాయి, ప్రైవేటు భవనాలలో ఎన్ని హాస్టల్స్‌ను నిర్వహిస్తున్నారో జిల్లాలవారీగా చెప్పాలి. ఇక 72 హాస్టల్స్‌ను ప్రైవేట్ వ్యక్తులు నడుపుతున్నట్టు తెలియవచ్చింది అని చెప్పారు. ఈ 72 హాస్టల్స్ ఏ ఏ ప్రాంతాలలో ఉన్నాయో జిల్లాలవారీగా వివరాలు చెప్పాలి. ఇక ఉమెన్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌ద్వారా చిత్తూరు జిల్లాలోని తిరుపతిలో ఒక వర్కింగ్ ఉమెన్ హాస్టల్ నడుస్తున్నది. చిత్తూరులో హాస్టల్‌ను నెలకొల్పారు. భవన నిర్మాణానికి డబ్బు కేటాయిస్తామని 35 లక్షల నుంచి 50 లక్షల రూపాయలవరకు డబ్బునైతే ఎన్‌హాన్స్ చేసారు కాని ఇంకా భవన నిర్మాణాన్ని చేపట్టలేదు. స్థల సేకరణలో జాప్యం జరుగుతోందా, లేకుంటే డబ్బు విడుదలలో జాప్యమా? లేకుంటే ఎవరైనా కాంట్రాక్టరుకు ఇస్తే వారే జాప్యం చేస్తున్నారా? ఎందువల్ల జాప్యం జరుగుతోందో తెలియజేయాలని కోరుతున్నాను.

ఉ..8.50

డా . జి . ఉమ(తెనాలి) ః– అధ్యక్షా, ప్రైవేటు వర్కింగు వుమెన్ హాస్టల్స్ వున్నాయని గౌర మంత్రిగారు చెప్పారు . వీటిని రాష్ట్రప్రభుత్వం వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందా? కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రాంటు ఇన్ ఏడ్ 90 శాతం వస్తుందని అన్నారు . కంప్లయింటు వచ్చినయెడల హాస్టల్‌లో వున్న స్టాఫ్‌పై రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకునే అవకాశం వుందా?

శ్రీమతి పి . సబితా ఇంద్రారెడ్డిః– ప్రైవేట్ వుమెన్ హాస్టల్స్ ఏవి అయితే వున్నాయో అవి తప్పకుండా పర్మిషన్ తీసుకోవాలని మంత్రిగారు చెప్పారు . తీసుకోనివి కూడా ప్రభుత్వ దృష్టికి వచ్చిందని చెప్పారు . పర్మిషన్ తీసుకోకుండా హాస్టల్స్‌ను నడిపే వారి మీద చర్యలు తీసుకున్నారా? హాస్టల్స్‌ను ప్రైవేటు వ్యక్తులు నడుపుతున్నప్పుడు చట్టబద్ధంగా నడపడానికి, ప్రభుత్వ యంత్రాంగం, నియంత్రణ ఏర్పాటు చేస్తారా? చెడుగా పేరు వున్న హాస్టల్స్‌కు పర్మిషన్ ఇవ్వకూడదని ప్రభుత్వం ఆలోచిస్తుందా? ముఖ్యంగా, ప్రభుత్వం మహిళలను ఎంకరేజ్ చేస్తున్నామి చెప్పడం జరుగుతోంది . ప్రతి మండలాలలో వర్కింగు వుమెన్ హాస్టల్స్‌ను ఇస్తామని చెప్పారు . మహిళల మీద చిత్తశుద్ధి వుంటె – నిన్న సభ జరిగినప్పుడు అర్థం అయింది .......

SMT. R. SHOBHA(Madanapalle): Certain private individuals under the pretext of setting up of working women hostels are getting huge funds from the Centre, but they are mis-using the funds so received. I therefore, request the Hon'ble Minister to take appropriate action in the matter.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి(నెల్లూరు):- వర్కింగు వుమెన్ హాస్టల్స్‌ను రాష్ట్రప్రభుత్వమే నిర్వహిస్తే చాలబాగుంటుంది . నెల్లూరు టౌనులో 13 ప్రైవేటు హాస్టల్స్ ఉన్నాయి . అక్కడ కనీస సౌకర్యాలు లేవు . ఖచ్చితంగా ఏదైనా నిబందన విధించాలని కోరుతున్నాను . గవర్నమెంటు వర్కింగు వుమెన్ హాస్టల్స్‌లో కేవలం 30 మందికి మాత్రమే ప్రొవిజన్ వుంటె, 6o మంది వుంటున్నారు . ఎగ్జామిన్ జరిగే పరిస్థితిలో 120 దాక వుంటున్నారు, దానిని ఎక్సుటెండు చేసే అవకాశం వుందా? 2002-2003కు ఇప్పటికే మూడు క్వార్టర్లు మాత్రమే రిలీజ్ అయింది . వాటికి గ్రాంటు రిలీ జ్ చేసే అవకాశం వుందా? గవర్నమెంటు హాస్టల్స్ పనిచేయడానికి హెల్పర్సు లేరు . వారిని ఎప్పాయింటు చేసే అవకాశం వుందా? సెక్యూరిటి గురించి జాగ్రత్తచర్యలు తీసుకోవాలి . మనం చూశాము – స్వచ్ఛంధ సంస్థలు పిల్లలను అమ్ముకునే పరిస్థితి వుంది . సెక్యూరిటి చాలా అవసరం . చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకుని ఏమ లాభం? సెక్యూరిటీ విషయంలో చర్యలు తీసుకోవాలి .

శ్రీమతి ఎస్ . సర్వసతి:- అధ్యక్షా, డా . కుతూహళమ్మగారు చిత్తూరు జిల్లా వర్కింగు వుమెన్ హాస్టల్ గురించి అడిగారు . చిత్తూరు జిల్లాలో ఇప్పటికే తిరుపతిలో వర్కింగు వుమెన్ హాస్టల్స్ చాలా వున్నాయి . అక్కడ గవర్నమెంటుది ఒకటి, ఇంకొక హాస్టల్ పద్మావతి మహిళా యూనివర్సిటికి సంబంధించి ఒకటి ప్రపోజ్ చేస్తున్నాము . అందుకు రు . 62 లక్షలు అవుతుంది . చిత్తూరులో వారు చెప్పినట్లు స్థల సేకరణ జరగాలి . స్థలసేకరణ జరిగిన వెంటనే, కన్‌స్ట్రక్షన్ టేకప్ చేస్తామని తెలియచేస్తున్నాను డా . జి. ఉమ గారు అడిగారు . రాష్ట్రప్రభుత్వం వద్ద వర్కింగు వుమెన్ హాస్టల్స్ కొరకు పర్మిషన్ తీసుకోవాలి .పర్మిషన్ తీసుకున్న తరువాతనే నడపాలని నిబంధన వుంది . ఏవైన కంప్లయింట్సు వచ్చినప్పుడు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది . ప్రైవేటు వర్కింగు వుమెన్ హాస్టల్స్ పై చర్యలు తీసుకున్నారాయని శ్రీమతి సబితా ఇంద్రారెడ్డిగారు అడిగారు . ఎక్కడ అయితే ఇర్రెగ్యులారిటీస్ జరిగాయో, తప్పకుండ చర్యలు తీసుకోవడం జరుగుతుంది . శ్రీమతి శోభగారు,మరియు శ్రీ వివేకానందరెడ్డిగార మాట్లాడుతూ, నెల్లూరు గురించి ప్రస్తావన చేశారు . 60 మంది కెపాసిటి కంటె, ఎక్కువ మంది వుంటున్నారని అన్నారు . దానిని ఎన్‌హన్సు చేయడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటుందని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను .

## షెడ్యూల్ కులాల బాలురను మరియు బాలికలను ఆవాస పాఠశాలలలో చేర్చుట

ప్రశ్న నెం . 43( 6969)

సర్వశ్రీ కాగిత వెంకటరావు(మల్లేశ్వరం), గద్దె బాబూరావు(చీపురుపల్లి), డి.వి . బాలవర్ధనరావు(గన్నవరం) – గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) మళ్లీ బడికి కార్యక్రమం క్రింద షెడ్యూల్డు కులాల నైవాసిక పాఠశాలల్లో చేరిన జిల్లావారీ ఎస్‌సి బాలుర, బాలికల సంఖ్య ఎంత?

ఆ) బాల కార్మిక వ్యవస్థ నుండి విముక్తి చెంది, పాఠశాలల్లో చేరిన పస్.సి బాలుర, బాలికల సంఖ్య ఎంత?

ఇ) దీనిని డైనమిక్ డేటాలో చేర్చడం జరిగిందా?

**సాంఘిక సంక్షేమశాఖ మంత్రి ( శ్రీ జె . ఆర్ . పుష్పరాజ్ ):**

అ) మళ్లీ బడికి కార్యక్రమం కింద2002-2003 విద్యా సంవతరంలో 46.881 మంది ఎస్‌సి బాలురు, బాలికలకు శిక్షణ నిచ్చి, వివిధ పాఠశాలల్లోను, సాంఘిక సంక్షేమ నైవాసిక విద్యా సంస్థలలో చేర్చడం జరిగింది . జిల్లా వారి వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది . (అనుబంధము -1)

ఆ) బాల కార్మిక వవస్థ నుండి విముక్తి చెందిన 77,998 మంది ఎస్‌సి బాలురు, బాలికలను 2002-2003 విద్యా సంవత్సరంలో పాఠశాలల్లో చేర్చడమయింది .

ఇ) పాఠశాల విద్యా శాఖ, ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ నైవాసిక విద్యా సంస్థల సంపఘం సమాచారాన్నంతటినీ కంప్యూటరైజు చేసింది . దానిని ఎప్పటికప్పుడు తాజా పరచడం జరుగుతున్నది .

శ్రీ కాగిత వెంకటరావు :- అధ్యక్షా, తమద్వారా మంత్రిగారిని రెండు,మూడు విషయాలను అడుగుతున్నాను . మళ్లీ బడికి కార్యక్రమం ఎప్పుడు ప్రారంభం అయింది? ఇంతవరకు ఎంతమంది ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులను పాఠశాలకు చేర్చారు? బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించడానికి ఎస్‌సి, ఎస్‌టిలలో ఇప్పటివరకు ఏ కార్యక్రమం చేపట్టారు .

శ్రీ జె .ఆర్ . పుష్పరాజ్ :- అధ్యక్షా, బాక్ టు స్కూలు ప్రోగ్రామ్ సాంఘిక సంక్షేమ శాఖ 1997లో ప్రారంభించడం జరిగింది . అప్పటినుంచి ఇప్పటివరకు 4 లక్షల 99,602 మందికి శిక్షణ ఇచ్చి రెగ్యులర్ స్కూలకులో చేర్చడం జరిగింది . ఈ బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ముఖ్యంగా, ఎస్‌సి, ఎస్‌టి లకు ఏ కార్యక్రమం చేపడుతున్నారని అడిగారు . రాష్ట్రప్రభుత్వం బాలకార్మికులు అనేదానికి మంచి నిర్వచనం ఇవ్వడం జరిగింది . 6 -15 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన బాలబాలికలను బాలకార్మికులుగా గుర్తించడం జరిగింది . ఈ నిర్వచనాన్ని ఈనాడు రాష్ట్రప్రభుత్వమే కాకుండా ఇతర రాష్ట్రాలు కూడా అమలు చేయడం జరుగుతా వుంది . ఎస్‌సి, ఎస్‌టిలకు సంబంధించి సాంఘిక సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ స్కూల్సు , బాక్‌టు స్కూలు ప్రోగ్రామ్, చదువుల పండగ, ద్వారా పిల్లలకు ఒక లక్షా 75 వేల 991 మంది ఈ ఆర్థిక సంవత్సరంలో వారిని బాల కార్మిక వ్యవస్థ నుండి విముక్తి చేసి, స్కూలులో చేర్చడం జరిగింది .

శ్రీ డి.వి. బాలవర్ధనరావు :- అధ్యక్షా, ఈరోజు రాష్ట్రప్రభుత్వం రాష్ట్రంలో అక్షరాస్యతను పెంచడానికి చాలా కార్యక్రమాలు తీసుకోవడం జరిగింది . ముఖ్యంగా బాల కార్మిక వ్యవస్థ గురించి ఏ ఏ కార్యక్రమాలు చేయడం జరిగింది . మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను .

ఉ. 9.00

శ్రీ పి. కిష్టారెడ్డి(నారాయణఖేడ్): బ్యాక్ టు స్కూల్ పథకంలో బ్రిడ్జి స్కూల్స్ పెట్టారు కొన్ని ప్రాంతాలలో ఎస్.టి పిల్లలు వారి తల్లిదండ్రులు పనికి పోయినప్పుడు ఆరు మాసాల కోసం బ్రిడ్జి స్కూల్స్‌లో వేశారు. కానీ వారు తిరిగి వచ్చిన తరువాత స్కూలు లేకుండా పోతోంది. కనుక బ్రిడ్జి స్కూల్స్ కాకుండా రెగ్యులర్ రెసిడెన్షియల్ స్కూల్స్‌గా ఇచ్చే ప్రతిపాదన ఉందా?

శ్రీ జి. నగేష్(బోథ్): మా జిల్లాలో కూడా దాదాపు 54 వేల మంది బాల కార్మికులున్నారు. అదిలాబాదు జిల్లాలో మా నియోజక వర్గం నుంచి బాల కార్మికులను బ్రిడ్జి స్కూల్స్ జామ్, కడెంలలో చేర్చడం జరుగుతోంది. కొన్ని సందర్భాలలో ఈ విద్యార్థులు బ్రిడ్జి స్కూల్‌లో చేరడానికి ఆలస్యం అయితే రు. 50 నుండి రు. 100 వరకూ ఫైన్ వేస్తున్న సందర్భం ఉంది. దాని వల్ల చాలా మంది విద్యార్థులు తిరిగి ఇళ్లకు పోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. అది రాకూడదు. ఆ రకంగా చేసే యాజమాన్యాల మీద చర్య తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం)ః బ్రిడ్జి స్కూల్స్‌లో ఎస్.సి ఎస్.టి పిల్లలను చేరుస్తున్నారు. ఇది మంచి కార్యక్రమమే కానీ డ్రాప్ అవుట్స్ ఉంటున్నాయి. హాస్టల్స్‌లో పర్యవేక్షణా లోపం వల్ల కూడా ఇబ్బందులు వస్తున్నాయి. జబ్బు పడిన వారిని పర్యవేక్షించే పరిస్థితి లేదు. కూనవరం నియోజక వర్గంలో రేపాక గ్రామంలో ఒక గిరిజన విద్యార్థి చనిపోయాడు. అక్కడక్కడ డ్రాపవుట్స్ ఉన్నాయి. పరిశీలిస్తారా? ఏ నిధుల నుంచి పర్యవేక్షిస్తారు?

డా. కె. గణపతి రావుః రెసిడెన్షియల్ కాలేజీలలోను, స్కూల్స్‌లోను ఆడపిల్లలకు సంబంధించిన వాటిలో టీచర్లుగా మగవారిని వెయ్యడం వల్ల ఇబ్బందులు వచ్చే పరిస్థితి ఉంది. మహిళా బోధకులు లభ్యమయితే వారినే పంపాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య(జనగాం)ః బాల కార్మికుల వ్యవస్థ నుండి విముక్తి చెందిన వారికి పాఠశాలల లో ప్రవేశం కల్పించామని సమాధానం చెప్పారు. ప్రవేశమయితే చేశారు కానీ మళ్లీ మానివేసిన బాలబాలికల సంఖ్య ప్రభుత్వ దృష్టిలో ఉందా? ఉంటే ఆ రకంగా కాకుండా చెయ్యడానికి ప్రభుత్వం తీసుకునే చర్యలేమిటి?

డా. ఎస్. అరుణ(గుంటూరు-2)ః చదువుల పండుగకు మళ్లీ బడికి పంపే కార్యక్రమానికి పర్యటనకు వెళ్లినప్పుడు ఈ బాల కార్మికుల తల్లిదండ్రులు చాలా పేద స్థితిలో ఉండడం, లేదా తండ్రి లేకపోవడం, కుటుంబంలో వికలాంగులుండడం వలనో, పిల్లలను బడికి పంపని పరిస్థితి ఉంది. అటువంటి వారి తల్లిదండ్రుల సంక్షేమం కోసం చర్యలు తీసుకుంటున్నారా? వారి పరిస్థితులు తెలుసుకోడానికి చర్యలు తీసుకుంటున్నారా? తల్లిదండ్రులు బాగుంటేనే వారి పిల్లలను బడికి పంపుతారు. కనుక ఆ విషయంలో శ్రద్ధ తీసుకుంటారా?

శ్రీ జె. ఆర్. పుష్పరాజ్ః బాలవర్ధన రావుగారు అడిగారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో లాంగ్ టర్మ్ బ్రిడ్జి కోర్సుల గురించి అడిగారు. వెలుగు పథకం ఫేజ్-1 క్రింద ఎంపిక చేసిన 6 జిల్లాలలో 24 రెసిడెన్షియల్ స్కూల్స్‌ను, ఫేజ్-2 క్రింద 16 జిల్లాలలో 64 రెసిడెన్షియల్ స్కూల్స్‌ను బాల కార్మికుల వ్యవస్థ నిరూలనకు ఉద్దేశించి పెట్టారు. దానిలో 20,092 మంది బాల కార్మికులను చేర్చడం జరిగింది. అదే విధంగా రాజయ్యగారు అడిగారు. స్పెసిఫిక్ ఇన్సిడెంట్ ఉంటే నా దృష్టికి తెస్తే చర్య తీసుకుంటాము. గణపతిరావుగారు అడిగారు. సాధ్యమయినంత వరకూ గర్ల్స్ స్కూల్స్‌లో రెసిడెన్షియల్‌లో ఆడవారినే ఇవ్వడం జరుగుతోంది. ఎక్కడయినా లేకపోతే, నా దృష్టికి తెస్తే, రెక్టిఫై చేస్తాము.

## యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంచే నల్గొండలో కళ్యాణ మండపం నిర్మాణం

ప్రశ్న నెం.44( 5906-జె)

సర్వశ్రీ నోముల నర్సింహయ్య, కె. వెంకటరెడ్డి(నల్గొండ), సున్నం రాజయ్య, పి. కిష్టారెడ్డి, ఎ. విఠల్ రెడ్డి(రామాయంపేట్), ఫరీదుద్దీన్ – గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) 12 సంవత్సరాల క్రితం యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నల్గొండలోని నాగార్జున కాలనీలో కల్యాణమండపం నిర్మాణం కోసం శంఖుస్థాపన చేశారా?
ఆ) అయితే అట్టి నిర్మాణాన్ని చేపట్టడానికి అయ్యే మొత్తం అంచనా వ్యయం ఎంత?

ఇ) నల్గొండ జిల్లాలోని దేవాలయాల నుండి దేవాదాయ శాఖకు వస్తున్న వార్షిక ఆదాయం ఎంత?
ఈ) జిల్లాలో రెవెన్యూ డివిజనువారీగా దేవాదాయ ఇన్‌స్పెక్టర్ల పదవులున్నాయా, అట్టి పదవులేవైనా ఖాళీగా ఉన్నాయా?

**దేవాదాయ శాఖ మంత్రి ( శ్రీ దండు శివరామరాజు):**

అ) అవునండీ
ఆ) రు. 4.50 లక్షలు
ఇ) రు. 16,55,59,702
ఈ) లేదండీ

శ్రీ నోముల నర్సింహయ్య: మంత్రిగారి సమాధానానికి ధన్యవాదాలు. 12 సంవత్సరాల క్రితం మొదలు పెట్టామన్నారు. రు. 4.50 లక్షలు ఖర్చు చెయ్యడానికి ఏమయిందండీ? ఎందుకు చెయ్యలేకపోతున్నారు? మంత్రిగారు ఎప్పుడూ శ్రమ పడుతూనే ఉన్నారు. గుడిలో లింగాలను మింగే వారిని పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. వారేమో పారిపోతున్నారు. ఈయనకు దొరకకుండా పోతున్నారు. ఎందుకు పట్టుకోలేకపోతున్నారు? ప్రజా సౌకర్యం కోసం చెయ్యడానికి వస్తున్న ఇబ్బంది ఏమిటి?

శ్రీ దండు శివరామ రాజు: మేడమ్, నర్సింహయ్యగారు చెప్పారు. రు. 4. 50లక్షల ఖర్చు ఎందుకు చెయ్యలేకపోయారని అంటున్నారు. ఆ నాటి కమీషనర్‌గారు అన్ని జిల్లాలలో అసిస్టెంట్ కమీషనర్స్ ఆఫీసులు పెట్టాలని అక్కడ గల పెద్ద దేవాలయాల ద్వారా కట్టాలని ప్రతిపాదించారు తప్ప నల్గొండ జిల్లా ప్రజలు కోరితే కల్యాణ మండపం ప్రపోజల్స్ రాలేదు. దాని కోసం అసిస్టెంట్ కమీషనర్ కలెక్టర్‌ను, మునిసిపల్ అథారిటీ వారిని సైట్ అడిగారు. సైట్ ఇస్తామన్నారు. మా ఆఫీసుకు మాత్రమే కాదు, కల్యాణ మండపం కూడా కడితేనే ఇస్తామన్నారు. అందుకు అంగీకరించారు. ఆ తరువాత పేపర్ మీద లేకపోయినా జరుగుతుందనే ఉద్దేశంతో ఆ నాటి కలెక్టర్ 1998లో శంఖుస్థాపన చేశారు. ఆ తరువాత వారు సైట్ హ్యాండోవర్ చెయ్యలేదు. సరి కదా, దానిని రామకృష్ణ మిషన్‌కు ఇచ్చారు. ఇచ్చేది, ఉందా లేదా అని ఎండోమెంట్స్ వారు అప్రోచ్ అయితే, గవర్నమెంట్ 1992లో డైరెక్షన్ ఇచ్చింది. వేరే సైట్ ఇవ్వాలని ఆదేశించింది. దాని ప్రకారం రవీంద్రా నగర్‌లో ఇస్తామని అంగీకరించారు. కొన్ని కండిషన్స్ పెట్టారు. మునిసిపల్ కమీషనర్‌గారు మెంబర్‌గా ఉండాలని, మునిసిపల్ వారు ఎప్పుడు అడిగితే అప్పుడు కల్యాణ మండపం ఉచితంగా ఏర్పాటు చెయ్యాలని అన్నారు. రెండు సంవత్సరాల లోపు నిర్మాణం పూర్తి చెయ్యాలని నిబంధనలతో సైట్ ఇస్తామన్నారు. కానీ దానిని కూడా ఎగవేశారు. అప్పుడు ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్ రెండు, మూడు సార్లు వారిని సైట్ ఇవ్వండని, పూర్తి చేస్తామనీ అడిగారు.
ఉ.9.10

15-11-98, 31-5-99 మరియు 4-10-99 వ తేదీల్లో అడిగితే ఇంతవరకు ఆ సైట్ అప్పగించలేదు నరసింహయ్యగారూ. అప్పగించి ఉంటే, ఈపాటికి కళ్యాణమండపంతోబాటు, మా ఆఫీసును కూడ కట్టుకుని ఉండేవాళ్లం . కాబట్టి ఇప్పటికైనా తమరు దయచేసి ఆ సైట్‌ను కాస్త ఇప్పించండి, వెంటనే స్టార్ట్ చేస్తాం . అక్కడ టిటిడి వారు కళ్యాణ మండపాన్ని 1993లోనే కట్టారు. ఇప్పుడు దీనిని దాని కన్నా పెద్దగా కట్టలేకపోవచ్చు కాని, కనీసం మా ఆఫీసు వస్తుంది, సభ్యుల కోరిక కూడ తీరుతుంది. కాబట్టి మీ కృషితో ఆ సైట్ ఇప్పిస్తే వెంటనే కన్‌స్ట్రక్షన్ చేపడతాం .

శ్రీ కె. వెంకటరెడ్డి : అధ్యక్షా, మున్సిపాల్టీ వారు ఆ స్థలాన్ని ఇవ్వడానికి ఇప్పటికే సిద్ధంగా ఉన్నారు. కాబట్టి రీ-ఎస్టిమేట్ వేసి కన్‌స్ట్రక్షన్ మొదలు పెడతారా? మేము కూడ కమీషనర్‌కు రెండు, మూడు సార్లు లేఖలు వ్రాయడం జరిగింది. మా జిల్లాలో లక్ష్మి

నరసింహస్వామి దేవాలయంతోబాటు, చెరువుకట్ట దేవాలయం కూడ ఉంది. దాని నుండి కూడ ఆదాయం బాగా వస్తుంది. అయితే ఆ దేవాలయపు నామినేటెడ్ ఛైర్మన్ అక్రమాలకు పాల్పడుతున్నారు . దేవాలయానికి సంబంధించి 20 ఎకరాల భూమి ఉంది. దానిని అతను వేరే వాళ్లకు ధారాదత్తం చేశారు. అది తెలిసి కమీషనర్‌గారు తరువాత దానిని క్యాన్సిల్ చేస్తే వారు కోర్టుకు వెళ్లారు. ఈ ల్యాండ్ నల్గొండ పట్టణంలో ఉంది. చాల విలువైనది. పొద్దున లేస్తే పేపర్లు చూస్తే, ''శివమెత్తిన దండు '' అని వార్తలు వ్రాయబడుతూ ఉంటాయి. కాని వాస్తవానికి చర్యలు ఏవీ తీసుకోవడం లేదు. మేము వారి దృష్టికి తీసుకొని వచ్చే సమస్యలను వారు చిత్తశుద్ధితో పట్టించుకుంటే, సమస్యలన్నీ పరిష్కారమవుతాయి. వెంటనే కళ్యాణమండపానికి సంబంధించి రీ–ఎస్టిమేట్ వేసి కన్‌స్ట్రక్షన్ మొదలుపెట్టాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ దండు శివరామరాజు : అమ్మా, నేను ఇప్పుడే చెప్పాను నరసింహయ్యగారు సైట్ హ్యాండోవర్ చేస్తే రేపే మొదలుపెడతాం అని . దానితోబాటు వారు ఇంకొకటి యాడ్ చేశారు నామినేటెడ్ ఛైర్మన్ 20 ఎకరాలు మిస్‌అప్రాప్రియేట్ చేశాడని. ఇరవై ఎకరాలేం ఖర్మ, బోలెడెంత ఉంది. ప్రతి దేవాలయానికి సంబంధించి ఏమేమి ప్రాపర్టీస్ ఉన్నాయో నేను, మా కమీషనర్, ప్రిన్సిపాల్ సెక్రటరీ మొత్తం రెవ్యూ చేశాం . మీరు కూడ సహకరిస్తే, మీ మీ నియోజకవర్గాల్లోని దేవాదాయ ఆస్థిపాస్తులను కాపాడుకోవచ్చు. మీరే ఒకప్పుడు టెనన్సీ యాక్ట్ తీసుకొని వచ్చారు. కాబట్టి దాని క్రింద మొత్తం హ్యాండోవర్ చేసుకుంటాం, దానికి మీరు సహకరించాలి. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ ప్రభుత్వమే ఈనాడు దేవాలయ ఆస్థిపాస్తులను కాపాడేందుకు ఛాలెంజ్‌గా చర్యలు తీసుకుంటున్నది. మీ సహకారంతో తప్పకుండా దేవాలయాల ఆస్థిపాస్తులను కాపాడుకొంటామని సవినయంగా మనవి చేసుకొంటున్నాను.

శ్రీ పి. కిష్టారెడ్డి : అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను, రాష్ట్రంలో కళ్యాణ మండపాల నిర్మాణం కొరకు ఫౌండేషన్ స్టోన్ వేసినవి ఎన్ని? వాటికి అయిన ఖర్చు ఎంత?

శ్రీ దండు శివరామరాజు : అమ్మా, అసలు కళ్యాణమండపాలు కట్టే పద్ధతి టి.టి.డి. వారిది . కమీషనర్, ఎండోమెంట్స్ ఆధ్వర్యంలో ఉన్న టెంపుల్స్ ద్వారా కళ్యాణమండపాలు కట్టడం చాల అరుదు. అయినా, అక్కడ ఉన్న పరిస్థితులను బట్టి కడుతున్నాం . ఈవేళ మొత్తం 217 కళ్యాణమండపాలు కట్టాం . మరి అలాగే, 20 ఇంకా కన్‌స్ట్రక్షన్‌లో ఉన్నాయి. అలాగే పదింటికి టెండర్లు పిలిచాం . 19 కళ్యాణమండపాలకు సంబంధించి కంట్రిబ్యూషన్, ల్యాండ్ ఇవ్వడం వంటి ఫార్మాలిటీస్ పూర్తి కావలసి ఉంది. వాటిని పూర్తి చేసినట్లయితే, మండల హెడ్ క్వార్టర్స్‌ను ప్రాతిపదికగా చేసుకొని కట్టడానికి తప్పకుండా ప్రయత్నం చేస్తామని తమరి ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను.

## కంప్యూటర్ల ద్వారా కలెక్టర్ కార్యాలయాల అనుసంధానం

ప్రశ్న నెం. 45(6325)

సర్వశ్రీ ఆనం రామనారాయణ రెడ్డి(రాపూర్), ఆనం వివేకానందరెడ్డి – గౌ. ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ మరియు కమ్యూనికేషన్ల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) జిల్లా కలెక్టర్ల కార్యాలయాల్లో వివిధ శాఖలను కంప్యూటర్ల ద్వారా అనుసంధానం చేస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే అదనపు సిబ్బందిని నియమించడానికి ఏదైనా చర్యలు తీసుకొంటున్నారా?

**ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మరియు కమ్యూనికేషన్ల శాఖ మంత్రి (శ్రీ బి. గోపాలకృష్ణా రెడ్డి ):**

అ) అవునండీ
ఆ) లేదండీ

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అవునండీ, లేదండీ అని మాత్రమే చెప్పారమ్మా ....

మేడమ్ స్పీకర్ : మీరు అడగండి ప్రశ్న. ప్రశ్న అడిగితేవారు జవాబు చెపుతారు.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అమ్మా, వేరే ప్రశ్నలకు సైక్లోస్టైల్ తీసిన ఆన్సర్లు ఇస్తున్నారమ్మా . కాని దీనికి మాత్రం కంప్యూటరైజ్ చేసిన సమాధానాన్ని ఇచ్చారు.

మేడమ్, అన్ని మండలాలకు కంప్యూటర్స్‌ను ఇచ్చారు. మా నెల్లూరు జిల్లాలోని దాదాపు 24 మండలాలకు సంబంధించి ఇచ్చిన కంప్యూటర్లకు ఇంటర్‌నెట్ కనెక్షన్స్‌లేవు. ఇప్పటికీ వాటిని ఆపరేట్ చేసే వాళ్లు లేరు. బయట ఇంటర్‌నెట్ సెంటర్స్‌ల్లో అప్ డేట్ చేస్తున్నారు. ప్రజలు ఇచ్చిన అర్జీల యొక్క వివరాలు, వారి యొక్క సమస్యలకు సంబంధించి ఆ వివరాలు వెబ్ సైట్స్‌లో ఉండటం లేదు. అటువంటప్పుడు ఎందుకు ఈ ఇంటర్‌నెట్ కనెక్షన్స్ ? కేవలం ప్రభుత్వం ఇచ్చే డేటా మాత్రమే అందులో ఫీడ్ చేస్తున్నారు. నా నియోజవర్గానికి వస్తే, నాది జిల్లా హెడ్ క్వార్టర్స్ . నా నియోజకవర్గానికి సంబంధించిన ఇన్ఫర్మేషన్ కోసం దాదాపు 3 నెలలు తిరిగిన తరువాతే మాకు డేటా ఇచ్చారు. ప్రతి ఆఫీసులోనూ కంప్యూటర్స్ ఉన్నాయి కాని, వాటిని ఆపరేట్ చేసేవారు లేక, అవి ప్రజల అవసరాలను తీర్చలేకపోతున్నాయి. ఆ విధంగా వాటిని ప్రజా ఉపయోగార్థం వినియోగించే రోజు ఎప్పుడు వస్తుందో తెలియచేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. ప్రజలు ఇచ్చే అర్జీల యొక్క వివరాలను కూడ అందులో ఫీడ్ చేస్తారా? అట్లాగే అర్జీలకు ఇప్పటి వరకు ఏమైన రశీదులు ఇచ్చి ఉన్నారా? అర్జీల వివరాలను కూడ వెబ్‌సైట్‌లో ఫీడ్ చేసి ప్రజలకు న్యాయం చేస్తే పరిస్థితి కల్పిస్తారా? జన్మభూమి వివరాలను వెబ్‌సైట్‌లో పెట్టామన్నారు. కాని రెండు రోజులు మాత్రమే అందులో వివరాలు కనిపించాయి, ఆ తరువాత మాకు కనపడలేదు. అధ్యక్షా, నేను ఒక విషయం వారి దృష్టికి తీసుకొనివస్తున్నాను, ఇప్పటికైనా వారి యొక్క ల్యాప్‌టాప్‌ను తెరిచి చూడమనండి. కబళవాయి మండలంలోని గోపవరం గ్రామానికి చెందిన రైతు ఆత్మహత్య చేసుకొన్నాడు. ఆ మేరకు ఎం .ఆర్.ఓ. కూడ సర్టిఫికేట్ ఇచ్చాడు. ఆ ఇన్ఫర్మేషన్ అందులో ఉందో లేదో చూడమనండి అధ్యక్షా . ఆ ఇన్ఫర్మేషన్ అందులో ఉండదు. మరి ఎందుకు అంత ఖర్చు పెడుతున్నాం ? ఇంకొకటి మేడమ్, పేపర్‌లెస్ సెక్రటేరియట్ తీసుకొని వస్తాం అని అంటున్నారు. అది ఎట్లా ఉంటుందో చూడాలని ఉందమ్మా. పేపర్‌లెస్ సెక్రటేరియట్ అంటున్నారు, కాని ఈ రోజాకి విపరీతమైన స్టేషనరీ కొంటున్నారు. ఆ స్టేషనరీ కొనుగోలు గురించి మీకు ఇప్పటికే తెలిసి ఉండి ఉంటుంది. పేపర్లు ఎందుకమ్మా, సి.డి. లే మార్చుకోవచ్చు కదా ! అది ఎప్పుడు వస్తుంది? ఇప్పుడు ఎలా ఉంది అంటే అమ్మా, అన్ని ''లెస్ '', పేపర్ లెస్, పని లెస్, అధికారం లెస్, అభివృద్ధి లెస్-- ఇట్లా అన్నీ లెస్సే . ఇంటర్‌నెట్ మీద, కంప్యూటర్ మీద ప్రమాణం చేసి మంత్రిగారిని అంతా నిజమే చెపుతానని ప్రమాణం చేయమనండమ్మా !

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి : అధ్యక్షా, వారు అడిగిన ప్రశ్న Whether it is a fact that various departments are being linked with the District Collectorates through Computers. If so, whether any steps have been taken to recruit additional staff?
ఉ. 9.20

మేడమ్ స్పీకర్ : ప్రశ్న వరకు చెప్పండి.

శ్రీ బి. గోపాలకృష్ణా రెడ్డి : అధ్యక్షా, వాస్తవానికి ఏమిటంటే, ఎ.పి. స్టేట్ వైడ్ ఏరియా నెట్ వర్క్ (ఏ.పి. స్వాన్ ) ద్వారా రాష్ట్రంలోని 23 జిల్లాల కలెక్టర్ల కార్యాలయాలతోబాటు, విజయవాడ, తిరుపతి పట్టణాలను కలుపుతూ 2 MBBS Optical Fibre Cable Networking leased life..... BSNL leased life backbone networking for the state and connecting Hyderabad with 23 districts including Thirupathi and Vijayawada and linking existing local area networking data sharing and inter-change with telephone facility, video conferencing and internet connectivity. ఇవన్నీ ఇన్‌క్లూడ్ చేసి హైదరాబాద్‌లోని సెక్రటేరియట్‌తోనూ మరియు హెచ్.ఓ.డిలను, అన్ని జిల్లాల కలెక్టర్ల కార్యాలయాలతోనూ లోకల్ ఏరియా నెట్‌వర్క్‌తో అనుసంధానం చేయడం జరుగుతుంది. బిఎస్ఎన్ఎల్ వారికి ముందుగా లీజ్‌కు ఇవ్వడం జరిగింది. వారు ఆప్టికల్ ఫైబర్ కేబుల్‌నెట్ వర్క్ ద్వారా రెండు సంవత్సరాలపాటు, ఫ్రీగా ఇచ్చారు. తరువాత వారు సంవత్సరానికి 3.85 కోట్ల రూ.లు చొప్పున చెల్లించే విధంగా మూడు సంవత్సరాల పాటు అగ్రిమెంట్ కుదుర్చుకోవడం జరిగింది. ''బూట్ '' సిస్టమ్ క్రింద రెంటల్ వసూలు చేసేందుకు గాను యు.టి. ఎల్ అనే కంపెనీని ఎపిటిఎస్ వారు టెండర్లు పిలిచి ఖరారు చేశారు. నెలకు రూ 1.1 కోటి చొప్పున 5 సంవత్సరాలకు అగ్రిమెంట్ కుదుర్చుకోవడం అయింది. ఆ విధంగా వారి సేవలు సంతృప్తికరంగా ఉండటమే కాకుండా, కాస్ట్ ఎఫెక్టివ్‌గా ఉంటుంది. ఆ విధంగా తక్కువ ఖర్చుతో కమ్యూనికేషన్ ఫెసిలిటీస్ మనం తీసుకుంటున్నాం. గౌరవ సభ్యులు అడుగుతూ, మండల స్థాయికి ఆ సేవలు ఎప్పటిలోగా వస్తాయని అడిగారు. అదే విధంగా వెబ్‌సైట్‌లో ఇన్‌ఫర్మేషన్ అప్ టు డేట్ ఉండం లేదు, ఆ విధంగా అప్ డేట్ చేయడానికి మీరేమి చర్యలు తీసుకొంటున్నారని అడిగారు. ప్రస్తుతం ఏపిస్వాన్ ద్వారా డిస్ట్రిక్ట్ కలెక్టర్స్ కార్యాలయాలకు కనెక్టివిటీ ఏదయితే ఉందో, దానిని ''బూట్ '' సిస్టమ్ క్రింద ఇచ్చాం, కాబట్టి అందులో మనం ఉద్యోగస్తులను పెట్టుకోలేము, ఆ ఏజెన్సీ వారే కంట్రాక్టు సిస్టమ్‌లో పెట్టుకోవడం జరుగుతుంది. అందుకే వారు అడిగిన దానికి లేదండీ అని సమాధానం ఇచ్చాను. వారు ఇంకా కొంత ముందుకు పోయి అడిగారు, మండల లెవల్‌లో కనెక్టివిటీ కల్పించామన్నారు. గతంలో అసలు కంప్యూటర్ పెడతామంటేనే వద్దు అన్న వాళ్లు ఈ రోజు కంప్యూటర్లు అడుగుతున్నారు. దాని యొక్క ఉపయోగాలు ఇప్పుడు తెలుసుకుంటున్నారు. అయితే ఇంకా వాటి ఉపయోగాలను విస్తృతం చేయాలి. ఎఫిసియంట్ అడ్మినిస్ట్రేషన్‌తో స్మార్ట్ గవర్నెసెస్ తీసుకొని వచ్చి, ఒక జవాబుదారీ తనాన్ని తీసుకొని రావాలనే ఉద్దేశ్యంతోనే ఈ స్కీమ్స్‌ను ప్రవేశపెట్టడం జరుగుతున్నది. ఎటువంటి స్కామ్స్ లేకుండా చూసుకొనే దానికి దీనివల్ల అవకాశం ఉంటుంది. ఇన్‌ఫర్మేషన్ ఈజ్ ది పవర్. ఇన్‌ఫర్మేషన్‌ను కరెక్టుగా పెట్టుకోగలిగితే ప్రతి ఒక్కరిని అందుబాటులో ఉంచుకోగల్గితే, ప్రజలకు మంచి పరిపాలనను అందించే అవకాశం ఉంటుందని ఈ ప్రభుత్వం నమ్ముతున్నది. అందులో భాగంగానే డిస్ట్రిక్ట్ ఇన్‌ఫర్మేషన్ ఆఫీసర్స్ అనే కొత్త పోస్టులను రూపొందించాం . ఇటీవలనే ఇంటర్‌వ్యూలు పూర్తి చేయడమయింది. దాదాపు 57 మందిని సెలక్టు చేశాం . అందులో 43 మంది రిపోర్టు చేశారు. అదే విధంగా సెక్రటేరియేట్‌లో 30 మందిని పెట్టుకున్నాం. ఇన్‌ఫర్మేషన్‌ను ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకొని అన్నీ కూడ ఒక ట్రాన్సపరెంట్ పద్ధతిలో అందరూ తెలుసుకునే విధంగా చేస్తున్నాం. అయితే వారు అన్నీ ''లెస్ '' అని చెప్పారు. We want to drive this Government in that direction. ప్రతి దానికి ఆఫీసులు చుట్టూ తిరగనవసరం లేకుండా చేస్తున్నాం . This Government believes in counselling system. మీకు తెలుసు గతంలో టీచర్స్ ట్రాన్స్‌ఫర్స్‌కు ఉత్తరమో, దక్షిణమో ఉంటే గాని పనులు జరిగేవి కావు. కాని ఇప్పుడు అన్ని పోస్టుల ట్రాన్స్‌ఫర్స్‌కు కౌన్సిలింగ్ సిస్టమ్ తీసుకొని వచ్చాం .

అదే విధంగా ఈ రోజున హైదరాబాద్‌లో ఈ–సేవ సెంటర్స్ పెట్టాం . దాని నల్ల ప్రజలు ఎంతో సంతోషిస్తున్నారు. ఇంటి పన్ను, వాటర్ బిల్లు, టెలిఫోన్ బిల్లులు అన్నింటిని వీటి ద్వారా ఒకేసారి చెల్లించే అవకాశం కల్గుతుంది. సినిమా టిక్కెట్లు కూడ ఈ కేంద్రాల ద్వారా అమ్మించడం జరుగుతున్నది. అదే విధంగా పాస్‌పోర్టు అప్లికేషన్స్ కూడ ఇస్తున్నాం We want to reduce the interface of the people with the Government and the very intention of this Government is to lessen the powers in the hands of somebodyelse ఆ విధంగా అన్నీ ''లెస్ ' ' చేయాలని ఒక సిస్టమ్యాటిక్ పద్ధతిలో పోతున్నాం . కరప్షన్ లెస్ చేయాలనుకొంటున్నాం . అందుకనే అధికారాలు ఎవరి చేతుల్లోనూ ఉండకూడదని, అధికారం అల్టిమేట్‌గా

లంచగొండితనానికి  దారితీస్తుందని మా ప్రభుత్వం నమ్ముతున్నందు వల్ల అలా లేకుండా చేసే దానికే ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీని ఉపయోగించుకుంటూ ముందుకు పోతున్నాం .

మేడమ్ స్పీకర్ : క్వశ్చన్ నంబర్ .....

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి :  అమ్మా, నా ప్రశ్నకు అసలు సమాధానమే ఆయన ఇవ్వలేదు.

## ఆప్కో ద్వారా సాంఘిక సంక్షేమ వసతి  గృహాలకు వస్త్రాల సరఫరా

ప్రశ్న నెం. 46(6963)

సర్వశ్రీ గద్దె బాబూరావు, కాగిత వెంకట్రావు, డి.వి. బాలవర్ధన రావు – గౌ. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) సాంఘిక సంక్షేమ శాఖ హస్టళ్లల్లో వుంటున్న విద్యార్థులకు కావలసిన వస్త్రాన్ని ఆప్కో ద్వారా సరఫరా చేయడం జరుగుతున్నదా?
ఆ) అయితే, ప్రస్తుత సంవత్సరంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆప్కోకు అడ్వాన్సుగా ఇచ్చిన మొత్తమెంత ?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ జె.ఆర్. పుష్పరాజ్ ) :**

అ) అవునండీ
ఆ) అడ్వాన్సు మొత్తాన్ని చెల్లించడం జరగలేదు.  అయినప్పటికీ, ఇంతవరకు చేసిన సరఫరాలకు గాను ఆప్కోకు రూ. 2.35 కోట్ల మొత్తాన్ని చెల్లించడం జరిగింది.

శ్రీ గద్దె బాబూరావు : సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లల్లో విద్యార్థులకు ఇచ్చే బట్టలు ఆప్కో నుండి కావలసిన మేరకు మీరు కొనుగోలు చేస్తున్నారా?  లేకపోతే, ఇతర సంస్థల నుండి కూడ ఏమైనా కొంటున్నారా?  అలా అయితే ఆప్కో నుండి ఎంత కొంటున్నారు, ఇతర సంస్థల నుండి ఎంత పర్సేంటేజ్ బట్టలు కొనుగోలు చేస్తున్నారు?  రెండవది, ఆప్కో వారికి మీరు అడ్వాన్సును కొంచెం ఆలస్యంగా ఇవ్వడం వల్ల వారు కొంత తక్కువుగా సప్లయ్ చేసినట్లుగా తెలుస్తునది .  అది ఎంత వరకు నిజం ?  మూడవది, ఆప్కో వారు లేటుగా బట్టలు  సప్లయ్ చేసినందువల్ల,  ఇంతకు ముందు ఒక జత బట్టలు ఇచ్చి, ఈ నెలలో మరో జత బట్టలు ఇవ్వబోతున్నట్లుగా సమాచారం .  దానిని ఎప్పటిలోగా ఇస్తారు?  ఆప్కోకు మనం ఎంతవరకు బకాయిలు పడ్డాం ?  వాటిని ఎప్పటిలోగా చెల్లిస్తారు? నాలుగవది,  ప్రయివేట్ సంస్థలకు ఆర్డర్స్ ఇచ్చే బదులు, ఆప్కో సంస్థకే మొత్తం ఆర్డర్స్ ఇస్తే బాగుంటుంది. అడ్వాన్స్ సకాలంలో ఆప్కోకు చెల్లిం చకపోవడం వల్ల వారు ఆర్డర్స్ మేరకు సప్లయ్ చేయలేకపోతున్నారని తెలిసింది.  అది వాస్తవమా, కాదా?  ఈ నాలుగు ప్రశ్నలకు సమాధానాలు చెప్పవలసిందిగా తమరి ద్వారా గౌ. మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్  : మేడమ్ స్పీకర్, గతంలో  సాంఘిక సంక్షేమకు చెందిన హాస్టల్ విద్యార్థులకు కావలసిన బట్టలను ఆప్కో సంస్థ నుండి , స్టేట్ టెక్స్‌టైల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ నుండి, నేషనల్ టెక్స్‌టైల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ నుండి సేకరించడం జరిగేది.     అయితే 1994 లో ప్రభుత్వం జి.ఓ. నంబరు 150 ద్వారా రాష్ట్రంలో ఉన్న చేనేత కార్మికులను ఆదుకోవాలని, వారిని ప్రోత్సహించాలనే లక్ష్యంతో  సంక్షేమ  హాస్టల్స్ అన్నీ విధిగా నూటికి నూరు శాతం తమకు కావలసిన

బట్టలను ఆప్కో సంస్థ నుండే కొనుగోలు చేయాలని చెప్పి నిర్దిష్టమైన ఆదేశాలు ఇచ్చి, అమలు చేయడం జరుగుతున్నది. గత సంవత్సరం మేము అడ్వాన్స్ కొద్దిగా లేటుగా చెల్లించినా ఆప్కో క్లాత్ సరఫరా చేసింది. ఈ సంవత్సరానికి సంబంధించి 12,07,050 మీటర్ల బట్టకు మేము ఇండెంట్ పెడితే, దాంట్లో 8,00,333 మీటర్ల బట్టను సరఫరా చేసింది. దానికి సంబంధించి రూ. 2.5 కోట్లు మొత్తాన్ని చెల్లించడం జరిగింది.
ఉ.9.30

మిగతా క్లాత్ రాగానే దానికి పూర్తిగా చెల్లించడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. సంక్షేమ శాఖ నుండి ఆప్కోకు ఎటువంటి బకాయిలు లేవనే విషయం తెలియజేస్తున్నాను.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్: సంక్షేమ శాఖ హాస్టల్స్‌ను నడిపేది పిల్లలను ఉద్ధరించడానికా లేక నష్టాల్లో వున్న ఆప్కోను నడిపించడానికా? ఎంత పర్సెంట్ క్లాత్ , మిగతా సంస్థల నుండి తీసుకున్నారు? యన్‌టిసి, యస్‌టిసి గురించి చెప్పారు. ఇవి కూడా సింకింగ్ బోట్స్. దివాలా సంస్థలు . పైగా క్లాత్‌లో నాణ్యత లేదు. పిల్లలకు బెడ్‌షీట్స్ కూడా టైమ్‌లో సప్లయ్ చేయడంలేదు. షర్ట్ క్లాత్, ప్యాంట్ క్లాత్ అవసరమున్నా సప్లయ్ చేయడంలేదు. ఈ సంవత్సరం కావలసిన క్లాత్ మరుసటి సంవత్సరం కూడా సప్లయ్ చేయడంలేదు. చాలా హాస్టల్స్‌లో సరియగు టైమ్‌లో క్లాత్ సరఫరా చేయడంలేదు. ఆప్కోను ఆదుకోవాలనుకుంటే సబ్సిడీ యివ్వండి, కన్సెషన్స్ , అదర్ ఫెసిలిటీస్ యివ్వండి. కానీ ఈ రకంగా పిల్లల జీవితాలతో ఆడుకోవడం మంచిది కాదు. ఆప్కోనుండి కాకుండా మిగతా బట్టను యింకా ఎక్కడి నుండి తీసుకుంటున్నారు? వారికి ఎడ్వాన్స్ యివ్వవలసిన అవసరం ఏమిటి? ఇది ఛారిటబుల్ సంస్థ అయినట్లయితే పిల్లలను ఎందుకు యిబ్బందిపెడుతున్నారు?

శ్రీ జె. ఆర్. పుష్పరాజ్: అధ్యక్షా, నేను స్పష్టంగా చెప్పాను. నూటికి నూరు శాతం క్లాత్‌ను ఆప్కోనుండే కొనుగోలు చేయడం జరుగుతోంది. సాంఘిక సంక్షేమ శాఖ మాత్రమే కాకుండా ఇతర సంక్షేమ శాఖలు కూడా యిక్కడి నుండే కొనుగోలు చేస్తున్నాయి. సంక్షోభంలోవున్న ఆప్కోను ఆదుకోవాలని ఒకవైపు మాట్లాడతారు. మరొకవైపు ఈ రకంగా మాట్లాడతారు. ఆప్కో నుండి ఎందుకు కొనాలని అడగడం మంచిది కాదు. ఆ రంగాన్ని ప్రోత్సహించాలని, ఆదుకోవాలనే వుద్దేశంతో నూటికి నూరు శాతం బట్టను ఆప్కో నుండి కొనుగోలు చేస్తున్నాము. కొద్దిగా డిలే జరిగిన మాట యదార్థం . గత సంవత్సరం కూడా మొదటి జత యిచ్చిన తరువాత రెండవ జత బట్టలు యివ్వడంలో ఆలశ్యం అయింది. ఈ సంవత్సరం కూడా 12 లక్షల మీటర్ల బట్ట కొరకు యిండెంట్ పెడితే 8 లక్షల మీటర్ల బట్టమాత్రమే వచ్చింది. 15 రోజుల్లో మిగతా క్లాత్ సప్లయ్ చేస్తామని అధికారులు చెప్పడం జరిగిందని మనవి చేస్తున్నాను.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్స్‌లో పిల్లలకు యివ్వవలసిన బట్టలు యివ్వడంలేదు. అసెంబ్లీకి వచ్చే ముందు రోజే వాజేడు మండల్ హెడ్‌క్వార్టర్స్‌లోని హాస్టల్‌లో దుప్పట్లు, బట్టలు గత రెండు సంవత్సరాలుగా యివ్వడం లేదని చెప్పారు. ఎంతో దయనీయ పరిస్థితిలో వున్న దళిత విద్యార్థులకు మినిమం ఫెసిలిటీస్ కూడా సరిగా వుండడం లేదు. వారికి యివ్వడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. సాంఘిక సంక్షేమ మంత్రిగారు ఏ జిల్లాలో ఏయే హాస్టల్స్‌లో ఎన్ని సరఫరా చేసిందీ, ఇంకా ఎన్ని సరఫరా చేయవలసిందీ చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జె. ఆర్. పుష్పరాజ్: అధ్యక్షా, నేను యిందాకే చెప్పాను. ఒక జత యిచ్చాము. రాష్ట్రంలోని చాలా హాస్టల్స్‌లో రెండవ జత బట్టలు యివ్వడం కూడా జరిగింది. మిగతా జత బట్టలను 15 రోజుల్లో సరఫరా చేస్తామని మనవి చేస్తున్నాను.

## వికలాంగులకు మూడు చక్రాల బళ్ల పంపిణీలో అవకతవకలు

ప్ర. సం .47(6345)

సర్వశ్రీ కొండబాల కోటేశ్వరరావు, కె. లక్ష్మణ్ (ముషీరాబాద్), జి. రామకృష్ణారెడ్డి(పెద్దపల్లి), కె. హరిబాబు(విశాఖపట్నం) – గౌరవనీయులైన గిరిజన సంక్షేమం, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ''వెలుగు'' ప్రాజెక్టు క్రింద వికలాంగుల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం రు. 110 కోట్లను మంజూరు చేసిన విషయం వాస్తవమేనా?

ఆ) అంతర్జాతీయ వికలాంగుల వారోత్సవాలలో ముఖ్యమంత్రిగారు వికలాంగులకు ట్రైసైకిళ్లను పంపిణీ చేసిన విషయం వాస్తవమేనా?

ఇ) వికలాంగులకు ఉచితంగా పంపిణీ చేసిన పరికరాలను అధికారులు తిరిగి తీసుకున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

ఈ) అయితే అందుకుగల కారణాలేమిటి?

**వికలాంగుల సంక్షేమ శాఖామంత్రి (శ్రీమతి ఎం. మణికుమారి):**

అ) అవునండీ.

ఆ) అవునండీ.

ఇ, ఈ): ట్రైసైకిళ్లను పొందడానికి గుర్తించిన యిద్దరు లబ్ధిదారులు పంపిణీ సమయంలో అవసరమైన ధృవపత్రాలను సమర్పించనందున వారికి ట్రైసైకిళ్లను అందజేయలేదు. అయినప్పటికీ, దరిమిలా,ఎకనాలెడ్జ్‌మెంట్స్‌తో అవసరమైన లాంఛనాలను పూర్తి చేసిన వెంటనే ట్రైసైకిళ్లను వాళ్లకు అప్పగించడం అయింది.

శ్రీ కొండబాల కోటేశ్వరరావు: అధ్యక్షా, వికలాంగుల ఆర్థిక సంక్షేమానికి తోడ్పడే విధంగా రు. 110 కోట్లు కేటాయించినట్లు మంత్రిగారు చెబుతున్నారు. వారి ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ఏదయినా కార్యాచరణ పథకం చేపట్టిందా? వికలాంగులకు సంబంధించిన బ్యాక్‌లాగ్ వేకెన్సీలను ఎప్పటివరకు ఫిలప్ చేయగలరో చెప్పండి. ఇప్పటికీ చాలామంది వికలాంగులు పెన్షన్ పొందలేని పరిస్థితి వుంది. జన్మభూమి సందర్భంగా అక్కడక్కడ అభ్యర్థనలు వస్తున్నాయి. వికలాంగులందరికి పెన్షన్స్ అందేవిధంగా కార్యాచరణ పథకాన్ని రూపొందించి చేయవలసిందిగా కోరుతున్నాను. ఎప్పటివరకు ఈ కార్యక్రమాలన్నింటిని చేపడతారు? గత సంవత్సరం యియర్‌మార్క్ కాబడిన మార్జిన్ మనీ రు. 5.25 కోట్లు ఖర్చు చేయబడిందా, లేదా?

శ్రీమతి ఎం. మణికుమారి : అధ్యక్షా, గౌరవసభ్యులు అడిగిన విధంగా పెన్షన్స్, పరికరాలు, యివన్నీ , రాష్ట్రంలో వున్న వికలాంగులను ఐడెంటిఫై చేసి అందించడం జరుగుతోంది. అన్ని జిల్లాలలోను బ్యాక్‌లాగ్ వేకెన్సీస్ భర్తీ చేయడం జరిగింది. ఒకటి రెండు జిల్లాలలో భర్తీ చేయవలసి వుంటే, మనకు మార్చ్ 31 వరకు టైమ్ వుంది. ఆలోగా ఆ వేకెన్సీలను ఫిలప్ చేయడం జరుగుతుందని గౌరవసభ్యులకు తమ ద్వారా తెలియజేస్తున్నాను. 7వ విడత జన్మభూమి నుండి 18వ విడత జన్మభూమి దాకా వికలాంగులందరికి పరికరాలు అందే విధంగా అన్ని ఏర్పాట్లు చేశాము. పెన్షన్స్ కూడా యివ్వవలసి వున్నది. త్వరలోనే పెన్షన్స్ యివ్వడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

## మహిళా, శిశు సంక్షేమ శాఖలో నిధుల దుర్వినియోగం

ప్రశ్న నెం .48(5908)

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి (కోయిలకుంట్ల)– గౌరవనీయులైన మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) మహిళా శిశు సమగ్రాభివృద్ది కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖకు వార్షికంగా విడుదల చేస్తున్న కోట్లాది రూపాయల నిధులు దుర్వినియోగం అవుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?
ఆ) అయితే నిధుల దుర్వినియోగానికి బాధ్యులైన వ్యక్తులపై తీసుకుంటున్న చర్యలేమిటి?

**మహిళా, శిశు సంక్షేమ శాఖామంత్రి( శ్రీమతి ఎస్. సరస్వతి):**

అ, ఆ)లేదండీ. అయినప్పటికీ, కొన్ని నిధుల దుర్వినియోగానికి సంబంధించిన సంఘటనలు ప్రభుత్వ దృష్టికి వచ్చాయి. బాధ్యులైన వ్యక్తులపై క్రమశిక్షణ చర్యలను ప్రారంభించడమయింది.

శ్రీ యన్. రఘువీరారెడ్డి(మడకసిర): మంత్రిగారి సమాధానం చూస్తే ఆమె సెక్రటరీస్ వ్రాసింది చదివారా, లేక ఆమె స్వంతగా చెబుతున్నారా అనేది అర్థం కావడంలేదు. స్త్రీ శిశు సంక్షేమ శాఖలో నిధుల దుర్వినియోగం జరిగిందా అంటే లేదంటారు. కానీ దుర్వినియోగం జరిగినట్లు అభియోగం వచ్చిన వారిపైన చర్యలు తీసుకుంటామని అంటారు. దొంగతనమే కాకపోతే దొంగలు ఎలా వస్తారు? వారిపై చర్యలు ఎలా తీసుకుంటారు? మంత్రులకు ఏమి ట్రైనింగ్ యిస్తారో అర్థం కావడం లేదు. మంత్రిగారు నేను ఒకే యూనివర్సిటీలో చదువుకున్నాము. క్వాలిటీ జవాబు రానందుకు నాకు బాధగా వుంది. కొంతమంది మీద యాక్షన్ యినిషియేట్ చేసినట్లుగా చెప్పారు. వారు ఎవరు? ఎంతమంది వున్నారు? ఎంతవరకు నిధులు దుర్వినియోగమయ్యాయి? మీ శాఖలో అవినీతి లేని చోటు ఒకటైనా మీరు చూపించగలరా? ఫుడ్‌లో, సప్లయ్ చేసే మెటీరియల్‌లో అన్నిట్లో కరప్షన్ వుంది. నేను స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. చర్యలు యినిషియేట్ చేసిన వారు ఎంత మంది వున్నారు? వారు ఎవరు? ఎంతవరకు నిధుల దుర్వినియోగం జరిగిందో చెప్పమనండి.

శ్రీమతి ఎస్. సరస్వతి: గౌరవసభ్యులు కోట్లాది రూపాయల దుర్వినియోగం జరిగిందంటే లేదన్నాము. అక్కడక్కడ కొన్ని సంఘటనలు జరగగా, వాటికి బాధ్యులైన వ్యక్తులపై చర్యలు తీసుకుంటున్నామని చెప్పాము. ఎక్కడైనా స్పెసిఫిక్ యిన్సిడెంట్ వుంటే, మా దృషికి తీసుకువస్తే చర్య తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది.
ఉ.9.40

## సముద్ర తీరం వెంబడి టూరిస్టు బీచ్ రిసార్టుల నిర్మాణం

ప్రశ్న నెం.49( 6441 )

సర్వశ్రీ కోళ్ల అప్పలనాయుడు(ఉత్తరాపల్లి), కె. హరిబాబు, జి. రామకృష్ణారెడ్డి – గౌరవనీయులైన పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గారు దరుచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) మన రాష్ట్రంలో పర్యాటకులను ఆకర్షించేందుకు సాధారణంగా సముద్రతీరం వెంబడి వివిధ ప్రదేశాలలోను, ప్రత్యేకంగా విశాఖపట్టణం – భీమిలీ బీచ్ రోడ్డులో టూరిస్టు బీచ్ రిసార్ట్స్‌ను నిర్మించే ప్రతిపాదన ఏదైనా ఉందా?

ఆ) విశాఖపట్టణం – భీమిలీ బీచ్ రోడ్డుపై రుషికొండ దగ్గర వాటర్ స్పోర్ట్స్‌ను అభివృద్ధి చేయాలని కూడా ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నదా?

ఇ) అయితే వాటి వివరాలు ఏమిటి?

**పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి (శ్రీ తలసాని శ్రీనివాసయాదవ్) :-**

అ) అవునండీ.

ఆ) అవునండీ. ప్రాధాన్యతలకు లోబడి అభివృద్ధి చేయాలని ప్రతిపాదించడమయింది.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కోళ్ల అప్పలనాయుడు :- అధ్యక్షా, ఈ కార్యక్రమం చాలా ముఖ్యాతిముఖ్యమైనది. ఎందుకంటే గౌరవ మంత్రి గారు మేము గత సంవత్సరం ఈ కార్యక్రమాలన్నీ తిలకించాము. ముఖ్యంగా ఇటువంటి కార్యక్రమాలు గోవా,తమిళనాడు, మహాబలిపురం, కేరళ వంటి సముద్ర తీరాలలో చేయడం, వారు అభివృద్ధి చెందడం జరిగిందని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా విశాఖపట్నంలో అన్ని వసతులు, వనరులు ఉన్న ఈ విశాఖపట్నం–భీమిలీ బీచ్ రోడ్డులో అనేక కార్యక్రమాలు చేయడానికి అవకాశం ఉంది. కాబట్టి దీనిని సాధించడం కోసం వీటిని ప్రవేశపెట్టి పూర్తి చేయడానికి ప్రయత్నిస్తారని మనవి చేస్తున్నాను. వారి జవాబులో సాధ్యాసాధ్యాలు అన్నారు కాబట్టి ప్రభుత్వపరంగా సాధ్యం కానపుడు ప్రైవేటు పరంగా సైనా ఇటువంటి కార్యక్రమాలు చేపట్టి చేసినట్లయితే ఆర్థికంగా మనకు సరైన వసతి ఉంటుంది. తర్వాత ఉద్యోగాలు లేని అనేకమంది యువకులకు ఉపాధి కల్పించే అవకాశం ఉంటుంది. ఈ కార్యక్రమం ద్వారా వారిని ప్రోత్సహించడానికి ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాసయాదవ్ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విధంగా ఈరోజు రిసార్ట్స్ అన్నీ అభివృద్ధి చేసి, ముందుకు వెళ్లే దిశగా ప్రమోట్ చేస్తున్నాం. వారు స్పెసిఫిక్‌గా చెప్పిన ప్రాంతంలో కొన్ని కార్యక్రమాలను ప్రైవేటు ఇన్‌వెస్టర్ల ద్వారా చేయాలని చెప్పారు. ఇప్పటికే మేము కొన్ని కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. విశాఖపట్నం నంచి భీమిలీ వరకు వెళ్లే దారిలో రిషికొండ ప్రాంతంలో రూ.38 కోట్లతో కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అదే విధంగా ఎండడ గ్రామం, సాగర్ వద్ద సెనారో బీచ్ రెసార్ట్స్‌ను రూ.4.75 కోట్లతోను, జోడుగుళ్లపాలెం వద్ద రూ.2.15 కోట్లతోను ఎమ్యూజ్‌మెంటు, వాటర్ స్పోర్ట్స్, రూ.2.74 కోట్లతో ఎమ్యూజ్‌మెంటు పార్కును తీసుకోవడం జరిగింది. ఈ మధ్యకాలంలో లేపూల్‌గాని, 14 మీటర్ల హైట్‌తో ఎగిసిపడే అలలు, పెడల్ బోట్సు వంటి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ప్రభుత్వం కూడా గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని ఆలోచిస్తున్నది. ముఖ్యంగా వారు చెప్పిన నిరుద్యోగం గురించి, డైరెక్టు గా గాని, ఇండైరెక్టు గా గాని ఎంప్లాయిమెంటు జనరేషన్ చేయాలనే ఉద్దేశంతో టూరిజాన్ని ప్రమోట్ చేస్తున్నాం. ఇప్పటివరకూ 37 లక్షలమంది వరకూ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత టూరిజం డిపార్టుమెంటుకు ఉంది.

MADAM SPEAKER: Question No.50(6131) is postponed at the request of the Member.

## తుంగతుర్తిలోని వివిధ మండలాలలో కోతుల బెడద

స్వల్పవ్యవధి ప్రశ్న నెం.50- ఎ(7611 – ఎన్)

శ్రీ సంకినేని వెంకటేశ్వరరావు(తుంగతుర్తి) – గౌరవనీయులైన అటవీశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) తుంగతుర్తి నియోజకవర్గంలోని అరవపల్లి, నాగారం, కొత్తపల్లి, పార్యపల్లి, వర్థమానుకోట, రావులపల్లి గ్రామాలలో కోతుల బెడద తీవ్రంగా ఉన్న విషయం వాస్తవమేనా?

ఆ) పై బెడద వలన రైతుల పంటలు, ఆస్తులు దెబ్బతింటున్నాయన్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ) పై బెడదను అరికట్టేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**అటవీ శాఖ మంత్రి (శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు) :-**

అ) అవునండీ.

ఆ) అవునండీ.

ఇ) కోతులను ప్రొఫెషనల్ ట్రాపర్లు వలపన్ని పట్టుకోవలసివుంటుంది. స్థానిక సంస్థలు, ట్రాపర్లకు చెల్లింపులతో సహా కోతులను వలపన్ని పట్టుకోడానికి, పట్టుకున్న కోతులను అడవిలోకి దూరంగా వదలి వేయడానికి ఏర్పాట్లు చేస్తాయి.

## రాష్ట్రంలోని ఓటర్లందరికి ఎన్నికల గుర్తింపు కార్డులను జారీ చేయుట

స్వల్పవ్యవధి ప్రశ్న నెం.**50-బి(7613 పి)**

SRI D.SRINIVAS(Nizamabad), SRI D.NAGENDER(Asifnagar) AND SRI K.R.SURESH REDDY(Balakonda) - Will the Chief Minister be pleased to state

(a) whether it is a fact that the Electoral Authorities are proposing to issue Electoral Identity Cards to all the Voters in the State; and

(b) if so, the modalities adopted for the same?

**MINISTER FOR REVENUE (SRI P.ASHOK GAJPATHI RAJU) (DEPUTISING THE CHIEF MINISTER)**

(a) The Electors Photo Identity Cards programme, 2003 scheduled to be launched on 23-2-2003 will cover only residual electors, i.e., those who have not been issued Electors Identity Cards during 1995-96 and those added in the subsequent revisions of the Electoral Rolls. 3.35 crore voters were covered in the earlier round.

(b) The cards will be issued on-line to residual voters after due identification at Designated Photography Locations then and there by using digital cameras and computers. One designated photography location covers approximately 2 to 3 polling stations.

శ్రీ డి. శ్రీనివాస్ :- అధ్యక్షా, ఇదెట్లావుందంటే, మన ప్రభుత్వం ప్రాజెక్టులు చేపడుతున్నారు కాని వాటిని ఒక ప్రోగ్రాం ప్రకారం తేవడం లేదు. ఎప్పుడో 1985లో తీసిన ఫొటోగ్రాఫ్స్. మూడున్నర కోట్ల వోటర్లను తీసివేశామంటున్నారు. అసలు ఫొటో ఐడెంటిటీ కార్డుల ప్రాధాన్యతే పోయింది. అసలు వోటర్ల వద్ద అవి ఉన్నాయని అనుకోను. మీరు ఒక ప్రణాళిక ప్రకారం మోడర్న్

టెక్నాలజీతో చేస్తున్నాం అని, then and there చేస్తున్నామని అంటున్నారు. వోటర్సునందరినీ కవర్ చేయండి. Kindly cover all the voters. Make all the arrangements to see that total number of voters as on today are covered. ఇళ్లకు తాళాలు వేసి వున్నాయంటునారు. వైడ్ పబ్లిసిటీ ఇచ్చి చేస్తే బాగుంటుంది. కాంప్లికేషన్సు లేకుండా, ఇంపర్సనేషన్ లేకుండా ఉండడానికి ఫొటో ఐడెంటిటీ చేస్తున్నాము. కాబట్టి ఇప్పుడున్న వోటర్సు లిస్టు ప్రకారం చేస్తారా? ఎందుకంటే పాతవాటి ప్రకారం చెబితే, షిఫ్ట్ అయినవాళ్లు, పోగొట్టుకున్నవాళ్లు ఉంటారు. My request is to kindly cover all the voters as per the voters list. Enough of propaganda should be made. Everybody should get the opportunity. ఇళ్లకు తాళాలు వేసి వుంటే, It is the responsibility of the concerned officers to see that all the voters are covered. Steps should be taken and see that the whole of the voters list is covered. వాళ్లు ఎవైలబుల్‌గా ఉన్నపుడు తీసుకోవాలి. కూలీలు పగలంతా ఎక్కడికో పోయి రాత్రికి చేరతారు.

SRI K.R.SURESH REDDY: In the answer given, it has been stated that only the residual electors, will be covered i.e. those who have not been covered under earlier programme. People who were issued cards earlier might have changed their residences. They might have moved from one area to another area due to drought or occupational changes so on and so forth. . My first question is that we would like to know as to the fate of such voters. Will the Government issue fresh cards to them and if they are going to issue fresh cards, will they be free of cost, at least for the people below the poverty line.

For the second question it has been answered that the cards will be issued on-line to residual voters after due identification at Designated Photography Locations then and there by using digital cameras and computers. My question is that for the people living in the backward regions, to reach this on-line designated areas, say from interior places like tandas, forest areas where the on-line does not work, it means lot of area has to be covered and it also means lot of expenditure in terms of transportation. There are many such people who are living below the poverty line. I would like to know as to whether the Government will bear the cost of transportation.

ఉ 9 . 50

As it is, under Velugu programme some kind of village maping is going on. Most of the people are being identified as below poverty line and above poverty line. The whole village is being identified. Why don't you link up the issue of identity cards under this programme? If there is a possibility instead of villagers coming out, you send your digital cameras and your people to those areas.

శ్రీ డి నాగేందర్ ః మేడమ్ స్పీకర్, గౌరవ మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో 3 . 35 కోట్ల వోటర్లకు ఐడి కార్డులు ఇష్యూ చేశామని చెప్పారు . రాష్ట్రంలో మొత్తం ఎంతమంది వోటర్లు ఉన్నారు ? రాబోయే రోజులలో ఆన్‌లైన్ ద్వారా ఐడింటిటీ కార్డులు ఇవ్వాలని అనుకున్నారు . ఎంతమందిని ఐడెంటిఫై చేశారు ? ఎంతమందికి ఇస్తారు ? రెండవది 3 కోట్ల 35 లక్షల ఐడెంటిటీ కార్డులు ఇచ్చిన వాటిలో ఎలక్షన్ కమీషన్ రిజెక్ట్ చేశారు . కొన్నిటింలో క్లారిటి లేదు . వీడియో కెమెరాల ద్వారా తీశారు కాబట్టి ఐడెంటిఫికేషన్ సరిగా లేదని రిజెక్ట్ చేసిన మాట వాస్తవమా ? రిజెక్ట్ చేస్తే ఎన్ని చేశారు ? ఈ రోజులలో వున్న కరువు పరిస్థితిలో రాష్ట్రంలో ఉన్న వోటర్లు వోటు వేయడానికే ఇబ్బందికరమైన వాతావరణం వస్తున్నది . ఐడి కార్డులకు గాను రు 25 చార్జి చేస్తున్న మాట వాస్తవమా ? వోటరు మీద ఇది ఒక భారంగా తయారవుతుంది . దీనిపై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారని మీద్వారా మంత్రిగారిని కోరుతు న్నాను .

శ్రీ పి అశోక గజపతి రాజు ః రాష్ట్రంలో ఈరోజు వరకు As on 1.1.2003 five crores and forty nine lakh voters మన రాష్ట్రంలో వున్నారు . ఈ ఎలక్షన్ ఫోటో ఐడెంటిటీ కార్డులు దేశవ్యాప్తంగా ఒకే పద్ధతిగా ప్రకారం ఎలక్షన్ కమీషన్ చేస్తుంటారు . ఇందులో అయే ఖర్చు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరి సగం భరిస్తాయి . ఎలక్షన్ కమీషన్ ఇనస్ట్రక్షన్స్ ప్రకారం

మొదట ఇచ్చే కార్డు ఉచితంగా ఇస్తారు . తరువాత కొన్ని కండిషన్స్‌తో ఫ్రీగా ఇవ్వడం జరుగుతుంది . ఆ కండిషన్స్ ఏమిటంటే, Wrong photographs of elector. Incorrect name of the elector either in English or Hindi or any regional language. Incorrect name of father/mother/husband of the elector. Incorrect age as on the date of issue of original elector photo identity card. Wrong sex and cases where photographs of electors taken but cards not issued. ఈ కేసులలో వారు ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది . దీనితోపాటు నేషనల్ కలామిటీ అంటే వరదలు వంటివి వచ్చినపుడు , It is possible that some electors may have lost their cards and this is more likely to have occurred among the economically disadvantageous sections of the electorate and in areas which are frequenly affected by natural calamities like floods and fire accidents. అని మేము అనుకున్నాము . అలాంటి చోట్ల ఈ సమస్యలు ఉంటాయి . ఇక్కడ వారి ఇన్‌స్ట్రక్షన్స్ ప్రకారం ఫ్రీగా ఇవ్వవలసి ఉంది . డూప్లికేట్ కార్డులు ఉన్నవారికి ఫోటో డిజిటల్ కెమెరాతో తీసుకోవలసి వస్తుంది కనుక అటువంటి కేసులు ఉంటే This is what they will be doing. With regard to the cost of the cards those who have lost their cards should be charged Rs. 85/- as per the instructions of the Election Commission. శ్రీనివాస్‌గారు మొదటే నింద వదేస్తారు . The State Government has very little to do here to demonstrate sincerety or insincerety. The card is valid. If the elector moves from one constituency to another then validation can continue and there is no problem. If the card is intimated the validation will be continued.

డా ఎం వి మైసూరా రెడ్డి(కమలాపురం): స్పీకర్ మేడమ్, ఈ కార్డు రు 25 అంటున్నారు . రీప్లేస్‌మెంట్‌కు తక్కువ అవుతుందా ? ఇది మల్టీ పర్పస్ కార్డుగా వాడడానికి ప్రభుత్వం సెపరేట్‌గా ఏవయినా గైడ్‌లైన్స్ ఇస్తారా ?

శ్రీ కె ఆర్ సురేష్ రెడ్డి : మినిస్టరుగారు in (b) part of the reply said..వోటర్లు డిజిగ్నేటెడ్ ఏరియాకు వెళ్లాలని చెప్పారు . దూరదూర ప్రాంతాలలో ఉన్నారు కాబట్టి ట్రాన్స్‌పోర్టేషన్‌కు వోటరు ఖర్చు చేసుకోవాలా ? ప్రభుత్వం భరిస్తుందా ? రెండవది ఫోటో ఐడెంటిటీకార్డులు 5 సంవత్సరాల క్రితం ఇచ్చారు . అందులో చాలా పొరబాట్లు జరిగాయి . రెవిన్యూ మినిస్టరుగారి ఫోటో చూశాను, ఈరోజు నేను ఒక పోలింగ్ ఆఫీసర్‌నయితే ఆ ఫోటో అంగీకరించను . I will not allow him to cast his vote because his face has changed a lot. If I am a polling officer I will not allow him to cast his vote. అటువంటి చేంజెస్ వచ్చాయి . అటువంటి పరిస్థితి ఉంది కాబట్టి పేదవారికి ఎవరికయితే ఇచ్చారో Who have applied for fresh card especially people below poverty line the Government should inform the Election Commission to go to their rescue. వోటువేయడానికి ఎంతో ఇబ్బందికరంగా వచ్చి వోటు వేస్తారు . ఒక్కరికీ రు 25 ఇచ్చి, మళ్లీ రవాణా ఖర్చులు పెట్టుకుని కార్డులు తీసుకోవాలంటే చాలా ఇబ్బందికరంగా ఉంటుంది .

శ్రీ డి శ్రీనివాస్ : అధ్యక్షా in the larger interest of the democratic principles we made a suggestion. నేను సూచనలు ఇస్తున్నప్పుడు చాలా ఆనందంగా టిడిపి సభ్యులు పాజిటివ్‌గా తలలు వూపుతున్నారు . ఎందుకంటే ఈ 5, 6 సంవత్సరాలుగా సైన్స్ అండ్ టెక్నాలజీ ఎంతో ఎడ్వాన్స్ అయింది . ఎంతో వేగంగా చేయగలిగినప్పటికీ ప్రభుత్వం ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు చేస్తున్నందున, దయచేసి వారికి రాసి మళ్లీ మొత్తం ఐడెంటిటీ కార్డులు తీసుకుని ఏ వోటరుకు ఇబ్బంది కలుగకుండా చేస్తే బాగుంటుంది అని సూచన ఇస్తే అభాండాలు అంటే కష్టం . మీద్వారా కాకపోతే ఎవరిద్వారా ఇవ్వాలి . అసెంబ్లీ ద్వారా చర్చకు వచ్చినపుడు Since the issue has come up in the Assembly we are requesting the Government. ఎలక్షన్ కమీషన్‌కు రాయండి . సాధ్యమయినంతవరకు దొంగ వోట్లు పడకుండా ఉండాలనే భావనతో ఈ కార్యక్రమం తీసుకుని మొత్తం అందరి ఫోటోగ్రాఫ్స్ తిరిగి తీసుకోవాలి .

శ్రీ డి నాగేందర్ : మేడమ్ స్పీకర్, దేశంలో ఉన్న పౌరులందరికీ ఉన్న హక్కు ఇది ఒక్కటే . వోటుద్వారా వారికి కావలసిన నాయకులను, వారికి కావలసిన సిద్ధాంతాలకు గాని కట్టుబడే ఏ ప్రభుత్వాన్నయినా తెచ్చుకోడానికి ఇది ఒక ఆయుధం

. ఫోటో ఐ డి కార్డు స్పష్టంగా లేక, ఫోటో నచ్చకపోతే అది వారి పొరబాటు కాదు . This is a fundamental right of every citizen. You are part and parcel of the NDA Government. Therefore, you request the Election Commission.. తమరిద్వారా గౌరవ మంత్రిగారిని కోరేది ఎన్నికలు వచ్చే లోపల మీరు 5 కోట్ల 49 లక్షల వోటర్లను ఏదయితే ఐడెంటిఫై చేశారో వారందరికీ ఫో టో ఐడెంటిటీ కార్డులు ఇస్తారా ? రు 25 కామన్ మ్యాన్ మీద చార్జి చేయడానికి ఏదయితే ప్రయత్నం చేస్తున్నారో దానిని ఆపడానికి ఏమిచర్యలు తీసుకుంటున్నారో దయచేసి తెలియజేయాలని మీద్వారా కోరుతున్నాను .ఉ.10.00

SRI P. ASHOK GAJAPATHI RAJU: Here the ultimate decision is that of the Election Commission. As it is, designated photo location for about two to three polling stations is there. The distance that is likely to be traversed by the elector will come down to each Assembly segment. I would just request D. Nagender to have a look at the Constitution with reference to the Fundamental rights. I do not say more on that. The approximate or maximum distance for this designated photo location is about 2 K.M. This is what the guidelines are about. The Hon'ble Members are making a suggestion that all the electors should be covered. This is a suggestion that a lot of people have in mind. This is what all political parties have referred to when they had a meeting with the State Election Commission. So, all these ideas are very much there. This would be taken up with the Election Commission and whatever decision they will arrive at will be implemented. India is a vibrant democracy and the exercise is going on. It is true that with the permission of the Election Commission this card is sought to be treated as a multi-purpose household survey card in our State and this all the Hon'ble Members are aware of this. It is a different aspect totally.

డా ఎమ్.వి.మైసూరా రెడ్డి ః- అధ్యక్షా, ఎలక్షన్ కమిషన్ ఒప్పుకుంది. మరి గవర్నమెంట్ సంబంధిత శాఖ అధికారులకు మల్టీపర్పస్ కార్డులుగా వీటిని ట్రీట్ చేయవలసినదిగా ఆదేశాలను ఇస్తుందా?

శ్రీ పి. అశోక గజపతి రాజు ః- అధ్యక్షా, ఆ ఆదేశాలు ఎప్పుడో ఇవ్వడం జరిగింది. We are trying to activate the data banks and we are trying to use the card for identification. The work in different districts is going on. If separate question is put, I will definitely answer it. I will give complete information.

MADAM SPEAKER: Question-Hour is over. Now, Zero-Hour.

## జీరో అవర్

శ్రీ ఆర్.వెంకట్ రెడ్డి (సుజాతానగర్)ః- అధ్యక్షా, ఇది హోమ్ మినిస్టర్ గారికి సంబంధించిన విషయం . దయచేసి హోం మినిష్టరు గారు దీనిని నోట్ చేసుకుంటే సరిపోదు. యథార్థాలను తెలుసుకోవాలి. బాగా రియాక్ట్ కావాలి.

ఈనాడు వార్తా పత్రికలో మొన్న 18 వ తారీకున ఈ విషయం ప్రచురించబడింది. ఆయన ఎంత పెద్ద నేతో నాకు తెలియదు. తెలుగుదేశం పార్టీ పెద్ద నేతను ఏన్కూరు మండలంలో ఉన్న ఎంపిపి అధ్యక్షుడు కాంగ్రెసు పార్టీకి చెందిన వారు అని పేపర్లో వార్త రావడం జరిగింది. ఎంపిటిసి అధ్యక్షుడు మరి కొంత మంది అతనిని కరెంటు స్థంభానికి కట్టి కొట్టడం జరిగిందని 18 వ తేదీ పేపర్లో వార్త వచ్చింది. ఆ వార్తను చూసిన తర్వాత నేను వాస్తవాలను తెలుసుకోవాలని ఏన్కూరు మండలం బుద్ధ రామాపురం వెళ్లడం జరిగింది. అది వాస్తవం . పాతండ్ల సత్యనారాయణ అనే అతనిని టిడిపి వారు మా నేత అని చెబుతున్నారు. ఆ నాడు కొండబాల కోటేశ్వర రావు జీరో అవర్‌లో మాట్లాడటం జరిగింది. వారు వాస్తవాలు తెలుసుకోకుండా పేపర్లో వార్తను చూసి మాట్లాడటం జరిగింది. ఏన్కూరు మండలంలో అది అతి పెద్ద గ్రామం . ఆ గ్రామం ఆ ఎమ్‌పిపి , అధ్యక్షుడు కూడా దాదాపు 15 సంవత్సరాలు ఒక గ్రామంలో పాలేరుగా ఆ గ్రామంలో వుంటున్నాడు . మొన్న జరిగిన ఎంపిటిసి ఎలక్షన్స్‌లో అతను పెద్ద మనిషి అని కాంగ్రెస్ పార్టీ తరఫున అతనిని ఎలక్షన్స్‌లో ఎమ్‌పిపిగా నిలబెట్టడం జరిగింది . ఆయన ఎమ్‌పిపి అధ్యక్షుడుగా

ఎన్నుకోబడడం జరిగింది.        తర్వాత పాతండ్ల సత్య నారాయణ అనే అతను ఆ గ్రామం ప్రక్కన ఉన్న శ్రీరాంగిరి గ్రామ వాసి. అతను ఒక గిరిజన మహిళతో బుద్ధరామ పురంలో అక్రమ సంబంధం పెట్టుకున్నాడు.  ఆ గ్రామం వారు, పెద్దలు అందరూ రెండు మూడు సార్లు గిరిజన సోదరిని మందలించడం జరిగింది.  గిరిజన సోదరికి అంతకు పూర్వం కూడా ఒక టిడిపికి చెందిన వ్యక్తితో సంబంధం వుండేది.  అతనితో సంబంధం పెట్టుకుని, అతనితో కలిసి,  ఆ ఇద్దరు కలసి ఆమె భర్తను చంపడం జరిగింది. వారి పై కేసు కూడా నమోదు అయింది.  కానీ ఆ నాడు తెలుగు దేశం పార్టీ వారు , మరి అతను టిడిపికి చెందిన మహా పెద్ద నాయకుడని ధర్నా చేశారు.    దాని తర్వాత గంటకు నేను అక్కడకు పోయాను. ఆ రోజు అక్కడకు డిఎస్పి కూడా వచ్చారు. నేను వారికి పర్సనల్‌గా యథార్థాన్ని చెప్పాను.  ఎందుకంటే అతను ఒక గిరిజనుడు అని చెప్పి ఇన్ని రోజుల నుంచి ఒక పాలేరుగా ఉన్నాడని చెప్పి , అతను కాంగ్రెసు పార్టీకి చెందిన వాడని, ఆ గ్రామం పై అక్కసుతో టిడిపి వారు అతనిపై కేసు పెట్టి, అతనిపై డిఎస్పి పై బాగా ఒత్తిడి తెచ్చి సెక్షన్స్  323, 324, 506, 462, 452, 143 ప్రకారం 13 మంది తోబాటు ఇతనిపై కేసులు పెట్టడం జరిగింది .  ఇది అన్యాయం .  దయచేసి ముఖ్య మంత్రి గారు వాస్తవాలను తెలుసుకోవాలి.

అదే విధంగా అదే మండలంలో కళ్యాణపు సత్య నారాయణ అనే ఒక కోయను టిడిపి మహా నాయకులు , వారు 6 నెలల క్రితం చంపించడం జరిగింది.  ఆ హత్యకు సంబంధించి ఇంత వరకు ఎంక్వైరీ లేదు.  కనీసం దానిని గురించి ఒక్కరు కూడా పట్టించుకో లేదు.  కాబట్టి దయచేసి హోమ్ మినిస్టరు గారు వెంటనే స్పందించి తగు చర్య తీసుకోవాలి. వాస్తవానికి ఆ ఎమ్‌పిపికి కేసుతో ఏ మాత్రం సంబంధం లేదు.  ఒక పేద గిరిజనుడు అతడు.  ఆ గ్రామంలో సర్పంచ్‌గా కాంగ్రెసు పార్టీ వ్యక్తి గెలువడం జరిగింది. ఎమ్‌పిటిసిగా గెలువడం జరిగింది.  అదే విధంగా ఆ మండలంలో జిల్లా పరిషత్తులో కూడా కాంగ్రెసు పార్టీ వారు గెలువడం జరిగింది.  ఆ అక్కసుతో టిడిపి వారు ఈ పాతండ్ల సత్య నారాయణను వెనుక వేసుకుని కేసులు పెట్టారు. హోమ్ మినిస్టరు గారు దీనిలో ఉన్న యథార్థాన్ని తెలుసుకుని ఆ వ్యక్తిని వదిలి వేయాల్సిందిగా మనవి చేస్తున్నాను. అతనిని ఏన్పూరులో అరెస్ట్ చేయకుండా కొత్తగూడెం వన్ టౌన్‌లో అరెస్టు చేయడం జరిగింది.  ఇది యథార్థం కాదు.  అతనిని బలవంతంగా ఈడ్చుకుని పోయి ఏన్పూరులో అరెస్టు చేయకుండా కొత్తగూడెంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషనులో పెట్టడం జరిగింది.  దయచేసి హోమ్ మినిస్టరు గారు స్పందించి వెంటనే రియాక్ట్ కావాలని కోరుతున్నాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ :-   మేడమ్ స్పీకర్, వారు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది.  దానిపై ఎంక్వైరీ చేయిస్తాము. తప్పుని సరిగా తగు యాక్షన్ తీసుకుంటాము.

(అంతరాయం )

ఉ.10.10

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, నేను ఆఫీసర్స్‌తో మాట్లాడతాను.  అక్కడ జరిగిన విషయాన్ని తెలుసుకోకుండా జీరో అవర్‌లో సమాధానం చెప్పమంటే ఎట్లా చెపుతాను.

శ్రీ ఎమ్. ధర్మారావు :- అధ్యక్షా, ఇది భారీ నీటిపారుదల శాఖ మంత్రి గార్కి సంబంధించిన అంశం.  అదృష్టవశాత్తు ఎస్.ఆర్.ఎస్.పి.లో ఈ సంవత్సరం నీరు ఉంది.  కరీంనగర్, వరంగల్ జిల్లాల రైతులు వేసిన పంట చేతికి అందే సమయం ఆసన్నమైనది.  ఇప్పటికీ, ఇంకా ఎస్.ఆర్.ఎస్.పి.లో కొంత నీరు ఉంది.  రైతులు వేసిన మొక్కజొన్న, ప్రత్తి, వరి కోసం కనీసం మార్చి 15 వరకు కాలువల ద్వారా నీరు ఇవ్వడానికి ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.  త్రాగు నీటి సమస్య చాలా తీవ్రంగా ఉన్నందున

మార్చి 31 వరకు వరంగల్ లో మంచినీటిని కాకతీయ కెనాల్ ద్వారా ఇవ్వాలని కోరుతున్నాను. మంచి నీటి విడుదలకు తగిన ఆదేశాలను వెంటనే ఇవ్వాల్సినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చిన విషయాన్ని పరిశీలించి నిర్ణయం తీసుకొంటాను.

جناب سید سجاد- محترمہ اسپیکر صاحبہ میں آپ کے ذریعہ وزیر اقلیتی وبہبود کی توجہ مبذول کروانا چاہتا ہوں کہ نانک رام گوڑہ کے پاس South Central Railway ڈپارٹمنٹ والے وہاں پر تقریباً 500 مکانات کو منہدم کردیئے ہیں وہاں پر دو مساجد بھی ہیں اس کی حفاظت کی جائے کیونکہ یہ دومساجد درج رجسٹرڈ ہیں ان مساجد کی حفاظت کرنا یہ حکومت کی زمہ داری ہے-

جناب این محمد فاروق- سجاد صاحب نے نانک رام گوڑہ کی دومساجد کے تعلق سے کہے ہیں اگر یہ دومساجد درج اوقاف ہیں تو ضرور ان مساجد کی حفاظت کی جائیگی-

جناب سید سجاد- یہ دومساجد درج اوقاف ہیں اس کی حفاظت کرنا حکومت کی زمہ داری ہے-

جناب این محمد فاروق- اگر یہ دومساجد درج اوقاف ہیں تو ضرور اس کی حفاظت کی جائیگی-

---

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, ఇది విద్యుత్ శాఖ మంత్రి గార్కి సంబంధించిన విషయం. విద్యుత్ శాఖలో కాంట్రాక్ట్ లేబర్గా 1987వ సంవత్సరం నుండి పనిచేస్తున్న బిల్ కలెక్టర్స్కి నేటికీ జీతం ఐదారు వందల రూపాయలు మాత్రమే. వీరి పేరుతో కాంట్రాక్టర్లు వేలాది రూపాయలు తీసుకొని, సర్టిఫికెట్స్ ఇచ్చి ఏదో పద్ధతిలో ఉద్యోగాలు సంపాదించుకొన్నారు. హైకోర్టు కూడా భవిష్యత్తులో జరుపు నియామకాలప్పుడు కాంట్రాక్ట్ లేబర్కి కొంత ప్రయారిటీ ఇవ్వాలని చెప్పింది. ప్రత్యేకించి నల్గొండ జిల్లాలోని భువనగిరి డివిజన్లో మరియు మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వీరికి ఇబ్బంది లేకుండా చేయాలి. వీరిలో ఎక్కువ మంది ఎస్.సి. ఎస్.టి. మరియు బి.సి.లే ఉన్నారు. వీరికి మీరిచ్చే రూ.750లు ఏ మాత్రం సరిపోవడం లేదు. పైపెచ్చు కాంట్రాక్ట్ బేసిస్పై నియామకాలు చేస్తామంటున్నారు. అన్నిటికి ఏకైక ఔషధం 'జిందాతిలిస్మాత్' అన్న విధంగా వెళుతున్నారు. మంత్రిగారికి కనికరం ఉంటే, వీరికి కనీసం రూ.15 వందలో, రెండు వేలో ఇచ్చేట్లు నిర్ణయం చేయండి. ఒక ఎల్.డి.సి. ని నియమిస్తే నెలకు 4,500 రూపాయల వరకు జీతం ఇవ్వాల్సి వస్తుంది. కాబట్టి, వీరికి కనీసం సగమైనా ఇచ్చే ఏర్పాటు చేయండి. మేము ఏమైనా చెపితే మంత్రి గారు వెంటబడతారు. తప్ప మరొకటి ఉండదు. వారు అన్ని చేస్తామని, గొప్ప మాటలు చెపుతారు. ఇది ఎట్లా ఉందంటే 'ఇంటిపేరు కస్తూరి వారు ఇల్లు చూస్తే గబ్బిలాల వాసన' అన్న మాదిరిగా ఉంది. వీరి పరిస్థితి అంధకారంగా ఉంది. వీరి బ్రతుకులు అరణ్య రోదనగా ఉన్నాయి. ఇంతకు ముందు కూడా ఈ విషయం చెప్పినప్పటికీ స్పందించలేదు. వీరి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను.

శ్రీ కె.సుబ్బరాయుడు :- అధ్యక్షా, గౌ. సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకొన్నాను. తగు చర్య తీసుకొంటాను.

శ్రీ బైరెడ్డి రాజశేఖరరెడ్డి (నందికొట్కూరు):- అధ్యక్షా, శివరాత్రి పర్వదినం మార్చి ఒకటిన వచ్చింది. శ్రీశైలం లోని భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో అత్యంత వైభవంగా శివరాత్రిని జరుపుకొంటారు. స్వామి వారి దర్శనం కోసం కర్నాటక, మహారాష్ట్రల నుండి మా కర్నూలు జిల్లా నుండి లక్షలాది మంది శివ భక్తులు, శివ నామస్మరణ చేసుకొంటూ పాద యాత్ర చేసుకొంటూ వచ్చి దేవాలయంలో పూజలు చేస్తారు. వీరు నా నందికొట్కూరు టౌన్, ఆత్మకూరు మీదుగా వెళ్లడం అనాదిగా వస్తున్న ఆచారం. బైర్లూటి నుండి దట్టమైన అడవి ద్వారా నాగలూటి, వీరభద్రస్వామి, పెచ్చెరువు, భీముని కొలను ప్రాంతాల్లో చాలా గుళ్లు ఉన్నాయి. ఆ అడవి గుండా పాద యాత్ర చేస్తూ నెల 20రోజులుప్రయాణం చేసి శ్రీశైలం చేరుకొంటారు. ఎన్నో కిలో మీటర్ల నడక ద్వారా రావడం వల్ల వారు అలసిపోయి, అనారోగ్యం పాలౌతుంటారు. వీరికి మార్గ మధ్యలో వైద్య సదుపాయం చేయడానికి భీముని కొలువు, పెచ్చెరువు, ప్రాంతాల్లో స్వచ్ఛంద సంస్థలు శిబిరాలను నిర్వహిస్తుంటాయి. కొన్ని చోట్ల అన్నదాన శిబిరాలు కూడా నిర్వహిస్తుంటారు. ఈ ఫారెస్ట్‌లో ఎన్నో ఆగడాలు జరుగుతున్నా పెద్ద చర్యలు తీసుకోని డి.ఎఫ్.ఓ. ఈ స్వచ్ఛంద సంస్థలు నిర్వహించే వైద్య, అన్న దాన శిబిరాలను అడ్డుకొంటూ, నిర్వహించనీయకుండా రిస్ట్రిక్షన్స్ విధిస్తున్నారు. ఇది అన్యాయమైన విషయం. మా ఏరియాలో ఉన్న శివభక్తులు ఈ విషయమై ప్రొటెస్ట్ చేస్తూ సమాచారాన్ని పంపించారు. అటవీ శాఖ మంత్రి, దేవాదాయ శాఖ మంత్రులు ఈ భీముని కొలువు, పెచ్చెరువు, నాగలూటి రూట్ ద్వారా పాదయాత్ర చేయు భక్తులకు వైద్య, అన్నదాన కార్యక్రమాలను చేయాలని కోరుతున్నాను. ఇది ప్రాచీనకాలం నుండి ఉన్న రూట్. ఈ రూట్ గుండా వెళ్లడానికి ఏమి అబ్జక్షన్స్ ఉన్నాయో నాకైతే అర్థం కావడం లేదు. తగిన చర్యలు తీసుకోవాల్సినదిగా మంత్రి గార్ని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు ఈ విషయాన్ని ఇప్పుడే నా దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ రోజు ఈ అంశంపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఉ. 10.20

శ్రీమతి జె. దుర్గాంబ(మాచర్ల) :- మేడమ్, స్పీకర్, మాచర్ల నియోజక వర్గం కారంపూడి ప్రాంతంలోని శ్రీచక్ర సిమెంట్ ఫ్యాక్టరీ గురించి తెలియజేస్తున్నాను. ఆంధ్ర ప్రదేశ్‌లో సిమెంట్ పరిశ్రమ ఇబ్బందులలో వున్న విషయం ప్రభుత్వానికి తెలుసు. 1982 వ సంవత్సరంలో మాచెర్ల నియోజక వర్గంలో పార్థ సారథి సిమెంట్స్ పేరిటి సిమెంట్ ఫ్యాక్టరీని ప్రారంభించారు. అది కొంత కాలం కష్టనష్టాలతో నడవడం జరిగింది. తర్వాత యాజమాన్యం విధిలేని పరిస్థితులలో దానిని మూసి వేయడం జరిగింది. తర్వాత వచ్చిన యాజమాన్యం ఆ ఫ్యాక్టరీని శ్రీచక్ర సిమెంట్స్ పేరుతో కొంత డబ్బు ఖర్చు పెట్టి సాంకేతిక సామర్థ్యంతో నడిపించి, ఉత్పత్తిని పెంచడం జరిగింది. అయినప్పటికీ ఫ్యాక్టరీ నిలుపుకునే ప్రయత్నంలో సిమెంటు డిమాండుకు రెట్టింపు ఉత్పత్తిని చేయడంతో తగు గిరాకీ లేక ఆఫ్యాక్టరీ ఇబ్బదులలో పడింది. ఆంధ్ర ప్రదేశ్‌లో నేడు సిమెంటు పరిశ్రమ ఇబ్బందులలో పడింది. ఈ శ్రీచక్ర సిమెంట్స్ కూడా కొంత కాలం మూత పడినది అయినప్పటికీ స్థానికుల సహకారరతో మళ్లీ ప్రారంభించబడింది. కానీ ఇప్పుడు ఇక నడిచే విధానం కనపడడం లేదు. మా పల్నాడులో వ్యవసాయం సరిగా లేదు. ఈ ప్రాంతం తరచు కరువు కాటకాలకు గురవుతూ వుంటుంది. ఇప్పుడున్న ఈ సిమెంటు ఫ్యాక్టరీ పై ఆధారపడి 1000 కుటుంబాలు వున్నాయి. ఈ వేయిమంది కార్మికులు ఇది మూతపడినట్లైతే ఉపాధి కోల్పోతారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ కుటుంబాల వారు అంధకారంలో పడకుండా కాపాడడానికి తగు చర్యలు తీసుకోవాలి. యాజమాన్యం వారు బిఎఫ్ఐఆర్ కు పెట్టుకున్న విజ్ఞాపనను పరిశీలించి సానుకూలంగా స్పందించి ఆ ఫ్యాక్టరీకి కావలసిన సేల్స్‌టాక్స్, విద్యుత్ పరంగా అవసరమైన విధంగా రాయితీలు కల్పించి కార్మికులను , వారి కుటుంబాల వారిని ఆదుకోవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె. సుబ్బా రాయుడు :- అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. ఆ విషయాన్ని సంబంధిత శాఖా మంత్రి గారికి పంపి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

మేడమ్ స్పీకర్ ః- సభను టీ విరామం కొరకు 10 నిమిషాలు వాయిదా వేస్తున్నాను.

( ఉదయం గం .10.23 ని.లకు టీ విరామానికై సభ 10 నిమిషాలపాటు వాయిదాపడింది.)

(సభ తిరిగి ఉ. **11.00** గం.లకు సమావేశమైంది)
(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MADAM SPEAKER : 304s posted for the day are postponed. Now, I would request the Minister for Finance to present the Budget .

## 2003-2004వ సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) సమర్పణ

MADAM SPEAKER : Now, the House is adjourned to meet again at 8-30 AM on 24-2-2003.

**( The House then adjourned at 11-44 AM to meet again at 8-30 AM on Monday, the 24th of February 2003 )**